Place your advertisements on website

https://rajadhanivartalu.com
call us at whatsapp

94406 62699

# రాజధాని వార్తలు

RAJADHANI VARTALU

ఏపి రాజధాని అమరావతి రైతులు ఇప్పటికీ ప్రభుత్వం నుండి తమ వార్షిక కౌలు చెల్లింపుల కోసం ఎదురు చూస్తున్నారు. ప్రభుత్వం వారి వార్షిక కౌలు వీలైనంత త్వరగా చెల్లిస్తుందని ఆశిస్తున్నాను. ప్రభుత్వం మరింత ఆలస్యం చేస్తే అవి సరైన పద్ధతి కానే కాదు- పి.హుస్సేన్ ఖాన్, ఎం.ఎస్.సి. ఎడిటర్, రాజధాని వార్తలు

rajadhanivartalu@gmail.com
94406 62699

అమరావతి సంపుటి (Vol) : 7 సంచిక (Issue): 192 పేజీలు (Pages): 8 వెల: రూ. 2.00 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దినపత్రిక (Andhra Pradesh Capital's First Telugu Daily)

ఆదివారం, 8 - 3 - 2026

94406 62699 rajadhanivartalu rajadhaniv www.rajadhanivartalu.com NI No.: APTEL/2019/77985 Postal regd: GTR/114/2025-27 స్థాపితం: 2015

# అవకాశాల గనిగా భారత్... త్వరలోనే రివర్స్ మైగ్రేషన్

**- డేంజర్ బెల్స్‌ను ఊహించే పాపులేషన్ మేనేజ్మెంట్ పాలసీ - ప్రతిష్ఠాత్మక రైసినా డైలాగ్ 2026 సదస్సులో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు - తొలిసారి రైసినా డైలాగ్ సదస్సుకు ఓ రాష్ట్ర ముఖ్యమంత్రిని ఆహ్వానించిన నిర్వాహకులు**






**ఢిల్లీ:** అనేక దేశాల అభివృద్ధిలో భారతీయుల పాత్ర ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడకు వెళ్లినా భారతీయులు కనిపిస్తారని ఆయన స్పష్టం చేశారు. టెక్నాలజీ, టెలి కమ్యూనికేషన్స్ లాంటి సంస్కరణల్ని మొదటగా అందిపుచ్చుకోవటం వల్లే భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోందని సీఎం వివరించారు. ఢిల్లీలో భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైసినా డైలాగ్ సదస్సులో సాంకేతికత సుపరిపాలన భవిష్యత్తు అనే అంశంపై చంద్రబాబు మాట్లాడారు. సహకార సమాఖ్య దేశంగా కేంద్రంతో, పొరుగు రాష్ట్రాలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళుతున్నామని సీఎం వివరించారు. ఐటీలో భారతీయుల పరిజ్ఞానం అందరికీ తెలిసిందేనని .. డిప్లొమసి, ఫ్లెక్సిబిలిటీ విషయాల్లో వారికి మంచి పేరు ఉందని ముఖ్యమంత్రి అన్నారు. గతంలో సిలికాన్ వ్యాలీ లాంటి చోటుకు భారత్ నుంచి మేధోవలస జరిగిందని, త్వరలో రివర్స్ మైగ్రేషన్ మొదలవుతుందని ముఖ్యమంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. నైపుణ్యం, వనరులు ఉన్న చోటుకే అవకాశాలు వెతుక్కుంటూ వస్తున్నాయని తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా 60 శాతం మేర జీసీసీలు భారత్ కు వచ్చాయన్నారు. గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి దిశగా భారత్ దూసుకెళ్తోందని తెలిపారు. భవిష్యత్తులో అనేక దేశాలకు విద్యుత్ ను భారత్ ఎగుమతి చేస్తుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.

**అప్పుడు కుటుంబ నియంత్రణ-ఇప్పుడు జనాభా నిర్వహణ**

ప్రస్తుతం ప్రపంచ వ్యాప్తంగా అనేక దేశాల్లో వృద్ధుల సంఖ్య వేగంగా పెరుగుతోందని.. ఆ ప్రమాదాన్ని గుర్తించి ముందుగానే జాగ్రత్త పడుతున్నామని సీఎం వివరించారు. భారత్ లోని దక్షిణాది రాష్ట్రాల్లో ఉన్న 1.5 ఫెర్టిలిటీ రేటును 2.1 గా తీసుకెళ్లేందుకు పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీని తీసుకువచ్చామని సీఎం తెలియచేశారు. ప్రజాప్రతినిధిగా 30 ఏళ్ల క్రితం కుటుంబ నియంత్రణ గురించి ప్రచారం చేసి ఇప్పుడు పాపులేషన్ మేనేజ్‌మెంట్ గురించి చర్చిస్తున్నామని తెలిపారు. ఇద్దరు అంతకంటే ఎక్కువ మంది పిల్లలు ఉండాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని అన్నారు. ఇద్దరు కంటే ఎక్కువ మంది పిల్లలు ఉన్న వారికి అనేక ప్రయోజనాలు కల్పిస్తామని పేర్కొన్నారు. ఏజింగ్ సమస్యను ఎదుర్కొంటున్న దేశాలు జనాభా నిర్వహణపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని సూచించారు. మూడో బిడ్డ పుడితే రూ.25 వేల ఆర్థిక సాయం, నెల వారీగా రూ. వెయ్యి అందించాలని నిర్ణయించామని చెప్పారు. చైల్డ్ కేర్ లీవ్‌లాంటి ప్రోత్సాహకాలు ఆలోచిస్తున్నామని వివరించారు. భవిష్యత్తులో గ్లోబల్ కమ్యూనిటీకి సేవలు అందించే సామర్థ్యం భారత్ కు మాత్రమే ఉందని అన్నారు. వృద్ధుల సంఖ్య పెరుగుతున్న తరుణంలో పాపులేషన్ మేనేజ్‌మెంట్ అత్యంత కీలకమని సీఎం స్పష్టం చేశారు. పేద, ధనిక అనే తారతమ్యం లేకుండా ఇప్పుడు జనాభా వృద్ధిపై దృష్టి పెట్టాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. గతంలో ఉన్న పెద్ద కుటుంబాలు దేశానికి పెద్ద ఆస్తి అని.. ప్రస్తుతం అవి మైక్రో ఫ్యామిలీలుగా మారాయన్నారు. ఈ విషయంలో ప్రజల దృష్టి కోణం మార్చాలన్న ప్రయత్నంలో ఉన్నామని ముఖ్యమంత్రి వివరించారు.

**అమరావతిలో గ్లోబల్ లీడర్షిప్ సెంటర్**

విభిన్నంగా ఆలోచన చేసే వారి కోసం అమరావతిలో క్రియేటివ్ సిటీ నిర్మిస్తున్నామని.. డ్రోన్ సిటీ, ఏరో స్పేస్, ఎలక్ట్రానిక్స్ సిటీలను కూడా నిర్మిస్తున్నామని అన్నారు. సమీప భవిష్యత్తులో ఆరోగ్య రంగంలో పెనుమార్పులు రానున్నాయని.. గతంలో ఊహాగానే ఉన్న డ్రోన్ అంబులెన్సులు కూడా రియాలిటీలోకి వచ్చేశాయన్నారు. ఏఐ డేటా సెంటర్లతో ఏపీ ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటం కంప్యూటింగ్ డెస్టినేషన్‌గా ఏపీ తయారవుతుందని అన్నారు. మెరుగైన సదుపాయాలతో వ్యాపార అనుకూల ప్రాంతంగా ఆంధ్రప్రదేశ్‌ను తీర్చిదిద్దామని.. పెట్టుబడులతో వస్తే జాప్యం లేకుండా అనుమతులు ఇస్తున్నట్టు పేర్కొన్నారు. అమరావతిలో గ్లోబల్ లీడర్షిప్ సెంటర్ ను ఏర్పాటు చేస్తున్నామని సీఎం వివరించారు.

ఈ కార్యక్రమానికి కేంద్ర విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జైశంకర్ సహా 110 దేశాల నుంచి 2700 మందికి పైగా ప్రతినిధులు, మేధావులు, నిపుణులు, వ్యూహకర్తలు హాజరయ్యారు. 2016 నుంచి జరుగుతున్న ప్రతిష్ఠాత్మక రైసినా డైలాగ్ సదస్సుకు తొలిసారిగా ఓ రాష్ట్ర ముఖ్యమంత్రికి నిర్వాహకులు ఆహ్వానం పలికారు. వారి ఆహ్వానం మేరకు సీఎం చంద్రబాబు ఈ రైసినా డైలాగ్‌కు హాజరై తన అభిప్రాయాలను వివరించారు.

# 16న పొట్టి శ్రీరాముల విగ్రహావిష్కరణ

**- 58 అడుగుల ఎత్తులో అమరజీవి కాంస్య విగ్రహం - సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ఆవిష్కరణ**

**- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత - అమరజీవి స్మృతి వనం పరిశీలించిన మంత్రి సవిత**






**తుళ్లూరు/అమరావతి, (రాజధాని వార్తలు):** అమరజీవి పొట్టి శ్రీరాముల ప్రాణ త్యాగ ఫలితం భావితరాలకు తెలియజేయాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత తెలిపారు. పొట్టి శ్రీరాముల 58 రోజుల అమరణ దీక్షకు గుర్తుగా 58 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. రాజధాని అమరావతిలోని తుళ్లూరులో ఏర్పాటు చేస్తున్న అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతి వనంలో ఏర్పాటు చేస్తున్న ఆయన విగ్రహ పనులను శనివారం మంత్రి సవిత పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె తనను కలిసిన విలేకరులతో మాట్లాడారు. రాజధాని అమరావతిలో 6.8 ఎకరాల్లో స్టాట్యూ ఆఫ్ శాక్రిఫైస్ పేరుతో అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతి వనం ఏర్పాటు చేస్తున్నామన్నారు. స్మృతి వనంలో ఆయన కాంస్య విగ్రహాన్ని అమరజీవి చారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటు చేస్తోందన్నారు. అమరజీవి 58 రోజుల అమరణ దీక్షకు గుర్తుగా 58 అడుగుల ఎత్తైన ఆయన కాంస్య విగ్రహం ఏర్పాటు చేస్తున్నారన్నారు. ప్రత్యేక ఆంధ్ర రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసిన పొట్టి శ్రీరాములు ఆశయాలను, త్యాగాన్ని భవిష్యత్ తరాలకు అందించడమే స్మృతి వనం లక్ష్యమన్నారు. ఈ నెల 16న అమరజీవి 125వ జయంతి సందర్భంగా సీఎం చంద్రబాబు చేతుల మీదుగా పొట్టి శ్రీరాముల కాంస్య విగ్రహావిష్కరణను చేయబోతున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ఆయనతో పాటు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్, పలువురు మంత్రులు తరలిరానున్నారన్నారు. ఆర్యవైశ్యుల సంక్షేమానికి సీఎం చంద్రబాబు కట్టుబడి ఉన్నారన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ చేసిన రోజును రాష్ట్ర పండుగగా నిర్వహిస్తున్నామన్నారు. వాసవీ మాత పేరుతో ఆమె జన్మించిన పెనుగొండ గ్రామాన్ని వాసవీ పెనుగొండగా మార్చామని మంత్రి సవిత తెలిపారు. అంతకుముందు ఆమె, అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతి వనంలో జరుగుతున్న పనులను పరిశీలించారు. వీలైనంత త్వరగా పొట్టి శ్రీరాముల విగ్రహ ఏర్పాటు పనులు పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండీ రాకేశ్, ఇతర కూటమి



నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజమండ్రి కల్తీ పాల మిస్టరీ వీడింది..పాలలో కలిసిన ఆ 'విషమే' ప్రాణాలు తీసింది




**అమరావతి, (రాజధాని వార్తలు):** రాజమండ్రి పరిసర ప్రాంతాలను వణికించిన కల్తీ పాల ఉదంతంలో మరణాలకు గల కారణాలు ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ (ఎఫ్ఎస్ఎల్) నిర్ధారించింది. ఈ కేసులో ఐదుగురు బాధితుల మరణాలకు సంబంధించిన ఎఫ్ఎస్ఎల్, ఆర్ఎఫ్ఎస్ఎస్ ల్యాబ్‌ల నుంచి శనివారం తుది నివేదిక వెలువడింది. ఫోరెన్సిక్ నివేదిక ప్రకారం.. పాల వ్యాపారి సరఫరా చేసిన పాలలో 'ఇజి-ఇథైలిన్ గ్లైకాల్' అనే విషపూరిత కెమికల్ కలిసినట్లు నిర్ధారణ అయ్యింది. రసాయనాలు కలిసిన కల్తీ పాలను తాగడం వల్ల బాధితుల కిడ్నీలు పూర్తిగా దెబ్బతిని, వారు మరణించినట్లు అధికారులు వెల్లడించారు.

**అసలేం జరిగిందంటే..**

కోరుకొండ మండలం నరసాపురానికి చెందిన అడ్డాల గణేశ్వరరావు 'వరలక్ష్మి పాల కేంద్రం' పేరుతో వ్యాపారం నిర్వహిస్తున్నాడు. పాలను నిల్వ చేసే ఫ్రీజర్ లీక్ అవ్వడంతో, ఆ ప్రదేశంలో ఎం- సీల్‌తో అతికించాడు. అయితే, గత నెల 15వ తేదీన పాల కేంద్రంలోని పాలు చేదుగా ఉన్నాయని కొంతమంది ఖాతాదారులు ఫిర్యాదు చేసినప్పటికీ వ్యాపారి నిర్లక్ష్యంగా వ్యవహరించారు.

మరుసటి రోజు కూడా అవే పాలను రాజమండ్రిలో వివిధ ప్రాంతాలకు సరఫరా చేశాడు. ఫ్రీజర్ నుంచి లీక్ అయిన రసాయనాలు పాలలో కలవడం వల్లే అవి విషతుల్యంగా మారినట్టు దర్యాప్తులో తేలింది. పోలీసులు అక్కడ ఉన్న ఫ్రీజర్‌తో పాటు ఇతర పదార్థాలను స్వాధీనం చేసుకొని ల్యాబ్‌కు పంపగా ఈ షాకింగ్ నిజాలు బయటపడ్డాయి. గత నెల 16న ఈ కల్తీ పాలు సేవించి అస్వస్థతకు గురైన 20 మందిలో ఇప్పటి వరకు 10 మంది మరణించారు. మిగిలిన 10 మంది ఇంకా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ దారుణానికి బాధ్యుడైన అడ్డాల గణేశ్వరరావును పోలీసులు ఇప్పటికే అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఆయనపై 9 కేసులు నమోదయ్యాయి. డీఎస్పీ దేవకుమార్ ఆధ్వర్యంలో ఈ కేసు దర్యాప్తు వేగంగా కొనసాగుతోంది.

# లొంగిపోయిన 130 మంది మావోయిస్టులు.. నగదు బహుమతి ఎన్ని లక్షలంటే..



**హైదరాబాద్, (రాజధాని వార్తలు):** తెలంగాణలో మావోయిస్టుల లొంగుబాటు పరంపర కొనసాగుతోంది. ఇప్పటి వరకు తెలంగాణ పోలీసులు ముందు 721 మంది మావోయిస్టులు లొంగిపోయారు. మావోయిస్టుల నుంచి పోలీసులు ఇప్పటి వరకు 266 ఆయుధాలు స్వాధీనం చేసుకున్నారు. ప్రస్తుతం తెలంగాణ నుంచి 7 మంది మావోయిస్టులు అజ్ఞాతంలో ఉన్నట్లు అధికారులు గుర్తించారు. శనివారం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎదుట 130 మంది మావోయిస్టులు లొంగిపోయారు. దేవ్‌జీకి చెందిన పీఎల్‌జీఏ కమిటీ మొత్తం సరెండర్ అయిపోయింది. మావోయిస్టులు తమ ఆయుధాలను పోలీసులకు అప్పగించారు. 124 తుపాకులు, 5205 తూటాలతో సహా మావోయిస్టులు జనజీవన స్రవంతిలో కలిసి పోయారు. మావోయిస్టులు సరెండర్ చేసిన ఆయుధాలలో ఎఔాయా ఒఓఉ రైఫిల్ ఒకటి, ౦ఐ-47 రైఫిళ్లు 31, ఎఔాయా రైఫిళ్లు 21, ూఒఖీ రైఫిళ్లు 20, 303 రైఫిళ్లు18, 33 ఇతర తుపాకులు ఉన్నాయి. లొంగిపోయిన వారిలో దేవ్‌జీ, బడే చొక్కారావు గన్‌మెన్లు కూడా ఉన్నారు. ఇక, లొంగిపోయిన వారికి తెలంగాణ ప్రభుత్వం నగదు బహుమతి ఇస్తోంది.

**తెలంగాణ ప్రభుత్వ పునరావాస విధానం**

తెలంగాణ ప్రభుత్వం జనజీవన స్రవంతిలో కలిసిపోయిన డివిజనల్ కమిటీ సభ్యులకు ఐదు లక్షల రూపాయలు, ఏరియా కమిటీ సభ్యులకు నాలుగు లక్షల రూపాయలు, పార్టీ సభ్యులకు లక్ష రూపాయలు నగదు బహుమతి ప్రకటించింది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ మార్గదర్శకాల ప్రకారం ఆయుధాలతో సహా జనజీవన స్రవంతిలో కలుస్తున్న క్యాడర్లకు అదనంగా ప్రోత్సాహకాలు అందనున్నాయి.

# చిరంజీవికి ఎన్టీఆర్ జాతీయ పురస్కారం.. పవన్ స్పందన ఇదే




**అమరావతి, (రాజధాని వార్తలు):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గద్దర్ ఫిల్మ్ అవార్డులను ప్రకటించింది. ఈ అవార్డుల్లో అత్యున్నతమైన ఎన్టీఆర్ జాతీయ పురస్కారం మెగాస్టార్ చిరంజీవికి ప్రకటించారు. చిరంజీవికి ఎన్టీఆర్ జాతీయ పురస్కారం రావడంపై జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆనందం వ్యక్తం చేశారు. చిరంజీవికి అభినందనలు తెలియజేశారు. తెలుగు సినీ పరిశ్రమలో చిరంజీవి ప్రస్థానం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని డిప్యూటీ సీఎం పేర్కొన్నారు. 'అన్నయ్య, అగ్రశ్రేణి కథానాయకులు చిరంజీవికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ జాతీయ పురస్కారాన్ని ప్రకటించడం సంతోషాన్ని కలిగించింది. ఈ సందర్భంగా చిరంజీవికి హృదయ పూర్వక అభినందనలు. తెలుగు సినీ పరిశ్రమలో అన్నయ్య చిరంజీవి ప్రస్థానం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం' అని పేర్కొన్నారు. అలాగే, పైడి జైరాజ్ అవార్డుకు కమల్ హాసన్, బి.ఎన్.రెడ్డి అవార్డుకు సింగీతం శ్రీనివాసరావు, నాగిరెడ్డి-చక్రపాణి అవార్డుకు అశ్వినీదత్, రఘుపతి వెంకయ్య అవార్డుకు రమేష్ ప్రసాద్, కాంతారావు అవార్డుకు ఆర్.నారాయణమూర్తి, సి.నారాయణరెడ్డి (సినారే) అవార్డుకు సుద్దాల అశోక్ తేజ, అక్కినేని నాగేశ్వరరావు (ఏఎన్ఆర్) అవార్డుకు జయసుధ ఎంపికయ్యారు. వీరందరికీ పవన్ అభినందనలు తెలియ జేశారు. తెలుగు చిత్ర పరిశ్రమకు వారు అందించిన సేవలు విలువైనవన్నారు. గద్దర్ పురస్కారాలకు ఎంపికైనవారికీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అభినందనలు తెలియజేశారు.

# వ్యవసాయ అనుబంధ రంగాలను బ్యాంకర్లు ప్రోత్సహించాలి : జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల




**నెల్లూరు, (రాజధాని వార్తలు):** వ్యవసాయ అనుబంధ రంగాలను బ్యాంకర్లు ప్రోత్సహించేలా రైతులకు విరివిగా రుణాలు మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల బ్యాంకర్లకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జిల్లాస్థాయి బ్యాంకర్ల సమితి సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాలపై చేపట్టిన కార్యాచరణ వివరాలను లీడ్ డిస్ట్రిక్ట్ బ్యాంకు మేనేజర్ మణిశేఖర్ కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రీకరణ వల్ల రైతులకు అనేక ప్రయోజనాలు కలుగుతాయని, ఖర్చులు తగ్గి వ్యవసాయం మరింత సులభతరం అవుతుందన్నారు. ఈ నేపథ్యంలో వ్యవసాయ పనిముట్లు, ట్రాక్టర్లు, డ్రోన్‌లు వంటి పరికరాల కొనుగోలుకు అన్ని బ్యాంకులు ఉదారంగా రుణాలు మంజూరు చేయాలన్నారు. పశు, మత్స్య, కోళ్ల పరిశ్రమలను ప్రోత్సహించేలా బ్యాంకులు రుణాలు మంజూరు చేయాలన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాల్లో ఉన్న రైతుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని దరఖాస్తులను తిరస్కరించకుండా ఎక్కువ మందికి రుణాలు అందేలా చర్యలు తీసుకోవాలని బ్యాంకర్లకు సూచించారు. మన జిల్లాలో డ్రాగన్ ఫ్రూట్, బొప్పాయి మొదలగు ఉద్యాన పంటలకు రుణాలను మంజూరు చేసి తోడ్పాటు అందించాలన్నారు. పీఎం సూర్యఘర్ పథకాన్ని జిల్లాలో విస్తృతంగా ప్రజలు సద్వినియోగం చేసుకునేలా బ్యాంకర్లు వెంటనే రుణాలు మంజూరు చేయాలని సూచించారు.

చిన్న వ్యాపారాలను ప్రోత్సహించేలా ముద్ర రుణాలు, పీఎంఈజీపి రుణాలను మంజూరు చేయాలని కోరారు. జిల్లాలోని ప్రభుత్వ శాఖలకు సంబంధించిన యాక్టివ్‌గా లేని అకౌంట్లను వెంటనే యాక్టివ్ చేయించాలని సంబంధిత శాఖల హెచ్వోడీలకు సూచించారు. ఈ విషయమై బ్యాంకులతో సమన్వయం చేసుకుని వెంటనే తగిన పత్రాలతో ఈకేవైసి పూర్తి చేయించి బ్యాంకు ఖాతాలను పునరుద్ధరించాలని సూచించారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ మణిశేఖర్, డిఆర్వో విజయ్ కుమార్, నాబార్డ్ డిడిఎం బాబు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సత్యవేణి, డీఆర్‌డీఏ, డ్వామా, మెప్మా పీడీలు నాగరాజ కుమారి, గంగా భవాని, లీలారాణి, పశుసంవర్ధక శాఖ, మత్స్య శాఖ, ఉద్యానవన శాఖ అధికారులు రమేష్‌నాయక్, చాన్ బాషా, సుబ్బారెడ్డి తదితరులు, వివిధ శాఖల బ్యాంకర్లు పాల్గొన్నారు.

# సింహపురి సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా కిట్లు పంపిణీ



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా సింహపురి సోషల్ సర్వీస్ మరియు డిజిటల్ సోల్జర్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గ, 28వ డివిజన్ శాంతినగర్ నందు రెండు పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సింహపురి సోషల్ సర్వీస్ ఫౌండర్ షేక్ నయమతుల్లా మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి 25 కిలోల బియ్యం మరియు అవసరమైన నిత్యావసర సరుకులతో కూడిన రంజాన్ కిట్లను అందజేశారు. గత 4 సంవత్సరాలు నుంచి సింహపురి సోషల్ సర్వీస్ ఆధ్వర్యంలో దాతల సహకారాలతో ఈ పవిత్ర రంజాన్ మాసంలో పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నాము. సేవ కార్యక్రమాలకు సింహపురి సోషల్ సర్వీస్ ముందు ఉంటదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖాజా మస్తాన్ షరీఫ్, ఆరిఫ్, ముద్దసీర్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే రివర్స్ మైగ్రేషన్ మొదలు : సీఎం చంద్రబాబు




**న్యూఢిల్లీ :** ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా స్థానికులతో కలిసిపోయే అత్యుత్తమ డిప్లొమాట్స్ భారతీయులే అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఢిల్లీలో జరుగుతున్న అంతర్జాతీయ సదస్సు 'రైసినా డైలాగ్-2026'కు ఆయన హాజరై.. 'సాంకేతికత - సుపరిపాలన - భవిష్యత్తు' అనే అంశంపై కీలక ప్రసంగం చేశారు. ప్రపంచ దేశాలకు విస్తృత సేవలు అందిస్తున్న వారిలో భారతీయులే ఎక్కువగా ఉన్నారని తెలిపారు. ప్రత్యేకించి ఐటీ సహా వివిధ రంగాల్లో గ్లోబల్ కమ్యూనిటీ, ప్రపంచ సంక్షేమానికి భారతీయులు విస్తృత సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. గతంలో సిలికాన్ వ్యాలీలాంటి చోట్లకు మేధో వలసలు జరిగాయని.. కానీ త్వరలో రివర్స్ మైగ్రేషన్ మొదలవుతుందని ఆయన తెలిపారు. నిపుణులు, వనరులు ఉన్న చోటికే అవకాశాలు వెతుక్కుంటూ వస్తున్నాయని సీఎం చంద్రబాబు అన్నారు. దూరాలు ఇక అడ్డంకి కాదని, ఎక్కడి నుంచైనా పనిచేసే అవకాశాలు ఉన్నాయని వివరించారు. నాలెడ్జ్ ఎకానమీలో ఎక్కడైనా పెద్ద కంపెనీని ప్రారంభించి పనిచేసే అవకాశాలున్నాయని చంద్రబాబు తెలిపారు. త్వరలో డేటా సెంటర్‌ల కోసం గ్రీన్ ఎనర్జీని పెద్దఎత్తున ఉత్పత్తి చేస్తున్నామన్నారు. భారత్‌లో ప్రస్తుతం సింగిల్ గ్రిడ్ ద్వారా ఎనర్జీ ట్రాన్స్‌ఫర్మేషన్ జరుగుతోందని చెప్పారు. త్వరలో విద్యుత్ ఎగుమతి చేసేందుకు భారత్ ప్రయత్నాలు చేస్తోందని పేర్కొన్నారు. గ్రీన్ అమ్మోనియా కూడా ఆంధ్రప్రదేశ్‌లో ఉత్పత్తి చేస్తున్నామని ఆయన చెప్పారు. ఏఐ, క్వాంటం ఏఐ ఆల్గారిథమ్స్‌లో పెద్ద అవకాశాలున్నాయన్నారు సీఎం. ఇటీవల ట్రైనింగ్ కోసం పిలుపు ఇస్తే 50 వేల మంది రిజిస్టర్ చేసుకున్నారని వెల్లడించారు. ఏజింగ్ సమస్యను ఎదుర్కొంటున్న దేశాలు జనాభా నిర్వహణపై దృష్టి సారించాల్సిన అవసరం ఉందని సూచించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఫెర్టిలిటీ రేటును 1.5 నుంచి 2.1కు పెంచేందుకు పాపులేషన్ మేనేజ్‌మెంట్ పాలసీ రూపొందించామని చంద్రబాబు తెలిపారు. మూడో బిడ్డ పుడితే రూ.25 వేల ఆర్థిక సాయం, నెలవారీగా రూ.వెయ్యి అందించాలని నిర్ణయించామని చెప్పారు. చైల్డ్ కేర్ లీవ్‌లాంటి ప్రోత్సాహకాలు ఆలోచిస్తున్నామని వివరించారు. ఓ ప్రజాప్రతినిధిగా గతంలో జనాభా నియంత్రణపై మాట్లాడానని.. ఇప్పుడు భవిష్యత్ ప్రమాదాలను గుర్తించి జనాభా నిర్వహణ పాలసీని ప్రోత్సహిస్తున్నానని ఆయన చెప్పారు. పేద, ధనిక తారతమ్యం లేకుండా జనాభా వృద్ధిపై దృష్టి సారించాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. భారత్‌లో గతంలో పెద్ద కుటుంబాలు దేశ ఆస్తిగా ఉండేవని.. ఇప్పుడు మైక్రో ఫ్యామిలీలుగా మారాయన్నారు. ఈ విషయంలో ప్రజల దృష్టి కోణం మార్చే ప్రయత్నాలు చేస్తున్నామని సీఎం చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

# శ్రేయేష్ గుడుగుంట ప్రథమ వర్ధంతి సందర్భంగా సేవా కార్యక్రమాలు

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరంలోని బాలాజీ నగర్ గీతామయి వృద్ధాశ్రమంలో శ్రేయేష్ గుడుగుంట ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆశ్రమంలోని వృద్ధులకు అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది.

ఈ సందర్భంగా వారి తండ్రి అడ్వకేట్ వేణుగోపాల్ మాట్లాడుతూ ఈరోజు మా అబ్బాయి ప్రథమ వర్ధంతిని సందర్భంగా గీతామయి వృద్ధాశ్రమంలో అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది అలాగే నెల్లూరులో ఉన్న అన్ని వృద్ధాశ్రమాలకు అన్న ప్రసాద వితరణ చేయడం జరిగింది అలాగే రోడ్ సైడ్ ఉన్న వృద్ధులకు అనాథలకు వితరణ చేయడం జరిగింది. మా అబ్బాయి ఫ్రెండ్స్ అందరు పాల్గొనడం జరిగింది.

ప్రతి సంవత్సరం కూడా ఇలాగే సేవా కార్యక్రమాలు చేస్తుంటామని త్వరలో బాబు పేరుతో కూడా ఒక చారిటబుల్ ట్రస్ట్ స్టార్ట్ చేసి లైఫ్ లాంగ్ పదిమందికి ఉపయోగపడాలని ఈ సేవా కార్యక్రమాలు చేయాలని నిర్ణయించుకున్నాం మా బాబు ఆత్మ శాంతి కలగాలని కోరారు.

# అప్త ఫ్యాషన్స్ ఆధ్వర్యంలో వృద్ధులకు అల్పాహారం - పలుచోట్ల సేవా కార్యక్రమాలు

**నెల్లూరు, (రాజధాని వార్తలు):** నెల్లూరు నగరంలోని బాలాజీ నగర్ గీతామయి వృద్ధాశ్రమం నందు శుక్రవారం మా గురువుగారు అయినటువంటి విశ్వ సాయి విద్యాసంస్థల అధినేత నుమర్సు సత్యనారాయణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హర్ష సుబ్బు మాట్లాడుతూ ఎంతోమంది విద్యార్థులను మేధావులుగా తయారుచేసి వాళ్ళ జీవితంలో చక్కని భవిష్యత్తును అందించిన మా మాస్టర్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ వృద్ధాశ్రమంలో అల్పాహార విందు ఏర్పాటు చేశాం. అలాగే పలుచోట్ల మజ్జిగ చలివేంద్రం మరియు విద్యార్థులకు ప్యాడ్లు వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సుబ్బు, హర్ష, పవన్, పవన్ రాజ్, దేవా, మధు, సాయి చరణ్, ప్రణీత్, తదితరులు పాల్గొన్నారు.

# తెలుగు రాష్ట్రాల అభ్యర్థులకు 9 నుండి ఎయిర్ ఫోర్స్ ఓపెన్ రిక్రూట్మెంట్ ర్యాలీ

**- 9వ తేదీ నుండి ఎయిర్ ఫోర్స్ అగ్నివీర్ ఓపెన్ రిక్రూట్మెంట్ ర్యాలీ - ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్ర మహిళ, పురుష అభ్యర్థులకు - నాగార్జున విశ్వవిద్యాలయ ప్రాంగంలో ఎంపిక**



**గుంటూరు, (రాజధాని వార్తలు):** ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మహిళ, పురుష అభ్యర్థులకు మార్చి 9వ తేదీ నుండి ప్రారంభం కానున్న ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ అగ్నివీర్ వాయు ఓపెన్ రిక్రూట్మెంట్ ర్యాలీకి యంత్రాంగం సిద్ధమైంది. అగ్నివీర్ వాయు ఓపెన్ రిక్రూట్మెంట్ ర్యాలీని నిర్వహిస్తున్న ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ప్రాంగణంలో ఏర్పాట్లను ఇప్పటికే జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, హైదరాబాద్ ఎయిర్‌ఫోర్స్ రిక్రూటింగ్ అధికారి వింగ్ కమాండర్ షేక్ యాకూబ్ అలీ పరిశీలించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ అభ్యర్థులకు ఇది మంచి అవకాశం. నేరుగా ఓపెన్ రిక్రూట్మెంట్ ర్యాలీలో అర్హతగల అభ్యర్థులు పాల్గొనవచ్చును. హైదరాబాద్ ఎయిర్ ఫోర్స్ రిక్రూటింగ్ అధికారి వింగ్ కమాండర్ షేక్ యాకూబ్ అలీ ఆధ్వర్యంలో ఎయిర్‌ఫోర్స్ అగ్నివీర్ ఓపెన్ రిక్రూట్మెంట్ ర్యాలీ నిర్వహిస్తుందన్నారు. మార్చి 9, 10 తేదీలలో బాలికలకు, మార్చి 12, 13 తేదీలలో ఆంధ్ర ప్రదేశ్ పురుష అభ్యర్థులకు, మార్చి 15, 16 తేదీలలో తెలంగాణ పురుష అభ్యర్థులకు ఓపెన్ ర్యాలీ జరుగుతుందన్నారు. గుంటూరు జిల్లా ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో ఎంపిక కార్యక్రమం జరుగుతుందని చెప్పారు. 2005 జూలై 2 నుండి 2009 జనవరి 2వ తేదీ మధ్య జన్మించిన అవివాహిత పురుష, మహిళా అభ్యర్థులు అర్హులన్నారు. కనీస ఎత్తు 152 సెం.మీ. (స్త్రీ మరియు పురుషులు), ఇంటర్మీడియట్ (10+2) లేదా తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణత లేదా 3 సంవత్సరాల డిప్లొమా ఇంజనీరింగ్ లేదా 2 సంవత్సరాల ఒకేషనల్ కోర్సు ఉత్తీర్ణత కలిగిన విద్యార్హత ఉండాలన్నారు. మొత్తం మార్కుల్లో 50 శాతం మరియు ఇంగ్లీషులో 50 శాతం మార్కులు తప్పనిసరిగా ఉండాలని స్పష్టం చేశారు. అభ్యర్థులు ఎలాంటి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిన అవసరం లేదని, నేరుగా ర్యాలీకీ హాజరు కావచ్చని తెలిపారు. ఒరిజినల్ లేదా డిజీలాకర్ ద్వారా ధృవపరిచిన విద్యార్హత సర్టిఫికేట్లు (10 మరియు 12 పాసైన సర్టిఫికేట్లు లేదా తత్సమాన విద్యార్హత సర్టిఫికేట్లు), నివాస ధృవీకరణ (డొమిసైల్ సర్టిఫికేట్), ఎన్.సి.సి సర్టిఫికెట్ (ఒక వేళ ఉంటే), ఆధార్ కార్డ్, ఈ-మెయిల్ ఐడి, మొబైల్ నంబర్, ఇటీవలి తీసుకున్న 10 కాపీలు పాస్ పోర్ట్ సైజు కలర్ ఫోటోలు, ప్రతి సర్టిఫికెట్‌కు సంబంధించిన 6 జిరాక్స్ కాపీలు తీసుకు రావాలని వివరించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ మహిళ అభ్యర్థులు మార్చి 9వ తేదీన, ఆంధ్రప్రదేశ్ పురుష అభ్యర్థులు మార్చి 12వ తేదీన, తెలంగాణ పురుష అభ్యర్థులు మార్చి 15వ తేదీ ఉదయం 6 గంటల నుండి10 గంటలు వరకు నాగార్జున విశ్వవిద్యాలయం ప్రాంగణంలో హాజరు కావాలని కోరారు. 1.6 కిలో మీటర్ల పరుగు పోటీ, భౌతిక, శారీరక పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని చెప్పారు. ఉత్తీర్ణులైన అభ్యర్థులకు రాత పరీక్ష ఉంటుందని చెప్పారు. రాత పరీక్షకు ప్రశ్న పత్రం ఇంగ్లీష్, హిందీ భాషల్లో ఉంటుందని, ఒక తప్పు జవాబుకు పావు మార్కు తీసివేయడం జరుగుతుందని చెప్పారు.

# విపిఆర్ నేత్రా యజ్ఞం.. పేదల పాలిట వరం

**- నిర్విఘ్నంగా సాగుతున్న సేవా మంత్రం - 28 వేల మందికి పరీక్షలు, 16 వేల మందికి అద్దాలు - ఆదివారం మినహా ప్రతి రోజు ఒక్కో పంచాయతీలో సేవలు - కంటిచూపు మెరుగుపడిన గ్రామీణుల్లో పట్టరాని సంతోషం - సేవా తత్పరులు విపిఆర్‌కి హృదయపూర్వక ధన్యవాదాలు**





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** కంటి చూపు మందగించి చీకటిలో మగ్గుతున్న ఎంతోమంది వృద్ధులు, మహిళలు మరియు పేదలకు "విపిఆర్ నేత్ర" ద్వారా మళ్లీ లోకాన్ని చూసే భాగ్యం కలుగుతోంది. విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి చేపట్టిన అత్యంత ప్రతిష్టాత్మకమైన కార్యక్రమం వేలాది మందికి ఒక వరంలా మారింది. ఆర్థిక స్థోమత లేక కంటి సమస్యలతో బాధపడుతున్న పేదల కళ్లకు రక్షగా నిలుస్తోంది. నిరంతరం ప్రతి గ్రామానికి వెళుతూ.. పరీక్షలు చేస్తూ కంటి సంరక్షణకు భరోసా అందిస్తోంది. గ్రామం ముంగిటకే వైద్యం అందించాలన్న లక్ష్యంతో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి విపిఆర్ నేత్ర కార్యక్రమాన్ని గత ఏడాది నవంబర్ 3న ప్రారంభించారు. కంటి సమస్యల కోసం పట్టణాలకు వెళ్లలేని నిరుపేదల కోసం ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసి నేరుగా పల్లెల్లోకే వెళ్లి పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం కింద కంటి పరీక్షలతో పాటు, అవసరమైన వారికి ఉచితంగా కళ్లద్దాలను పంపిణీ చేయడం జరుగుతుంది. ఉదయగిరి నియోజకవర్గం నుండి ప్రారంభమైన ఈ యాత్ర, నెల్లూరు పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని ప్రతి ఇంటికి వెలుగులు నింపడమే లక్ష్యంగా సాగుతోంది. ఇప్పటివరకు ఉదయగిరి నియోజకవర్గంలోని వరికుంటపాడు, ఉదయగిరి, సీతారామపురం, దుత్తలూరు, వింజమూరు, కొండాపురం మండలాల్లోని 91 పంచాయతీల్లో విపిఆర్ నేత్ర సేవలందించింది. కొండాపురం మండలంలోని పంచాయతీల్లో ఇంకా కంటి శిబిరాలు సాగుతున్నాయి. ఇప్పటివరకు 28,386 మంది గ్రామీణులకు కంటి పరీక్షలు నిర్వహించగా.. 16,002 మందికి అంటే 57శాతం మందికి ఉచితంగా కంటి అద్దాలు అందజేశారు. ఎప్పటికప్పుడు ఏర్పాట్లపై, ప్రజలకు అందుతున్న సేవలపై ఎంపీ ఆరా తీస్తున్నారు. వసతుల మెరుగుకు తగిన సూచనలు చేస్తున్నారు. ఇటీవల ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి కొండాపురం మండలం గొట్టిగుండాలలో జరుగుతుకు విపిఆర్ నేత్ర సేవలను ఆకస్మికంగా సందర్శించిన విషయం కూడా విధితమే. ఇక మండలాల వారీగా చూస్తే... 1. వరికుంటపాడు మండలంలో 24 పంచాయతీల్లో 5257 మందికి టెస్టులు చేసి 2845 మందికి కంటి అద్దాలు అందించారు. 2. ఉదయగిరి మండలంలో 17 పంచాయతీల్లో 5006 మందికి కంటి పరీక్షలు చేయగా.. 3009 మందికి ఉచితంగా అద్దాలు అందించారు. 3. సీతారామపురం మండలంలో 14 పంచాయతీల్లో 4153 మందికి పరీక్షలు చేసి 2380 మందికి కంటి అద్దాలు అందజేశారు. 4. దుత్తలూరు మండలంలో 17 పంచాయతీల్లో 5043 మందికి కంటి పరీక్షలు చేసి 2944 మందికి అద్దాలు సమకూర్చారు. 5. వింజమూరు మండలంలో 12 పంచాయతీల్లో 6480 మందికి కంటి పరీక్షలు చేయగా 3640 మందికి అద్దాలు అందించారు. 6. కొండాపురం మండలంలో 19 పంచాయతీలకు గాను ఇప్పటివరకు 7 పంచాయతీల్లో 2447 మందికి పరీక్షలు చేసి 1184 మందికి అద్దాలు అందించారు.

కేవలం పరీక్షలు మాత్రమే కాకుండా, కంటి ఆరోగ్యంపై ప్రజల్లో అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం యొక్క మరో ముఖ్య ఉద్దేశం. ప్రజా సేవలో మేరు పర్వతంలా నిలిచిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వేలాది మంది కళ్లలో వెలుగులు నింపుతూ మానవత్వాన్ని చాటుకుంటున్నారు. సుమారు రూ.3 కోట్ల ఖర్చుతో ఒక బస్సును అత్యధునిక సంచార కంటి వైద్యశాలగా మార్చారు. పరీక్షలు పూర్తయిన అరగంటలోనే రోగులకు వారి అవసరానికి తగ్గట్టుగా నాణ్యమైన కంటి అద్దాలను అక్కడి కక్కడే ఉచితంగా అందజేస్తున్నారు. విజయవంతంగా కొనసాగుతున్న ఈ సేవలను జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలకు విస్తరించాలని వీపీఆర్ ఫౌండేషన్ లక్ష్యంగా పెట్టుకుంది.

# చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** రెవెన్యూ అధికారులందరూ రెవెన్యూ చట్టాలపై అవగాహన కలిగి ప్రజాసమస్యలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో రెవెన్యూ అధికారుల కాన్ఫరెన్సును కలెక్టర్ నిర్వహించారు. ఈ సదస్సులో పిజిఆరఎస్ గ్రీవెన్స్, మ్యూటేషన్లు, చుక్కల భూములు, 22ఎ కేసులు, జీరో ఖాతాలు, రీ సర్వే మొదలైన రెవెన్యూ అంశాలపై జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల సుదీర్ఘంగా చర్చించారు. ఎన్ని అర్జీలు పరిష్కరించారు, ఎన్ని పెండింగ్‌లో వున్నాయి, ఎంత సమయంలో పరిష్కరించారు, ఎందుకు పరిష్కరించలేదు, ఎండార్సుమెంటు ఎలా ఇచ్చారు మొదలైన అంశాలను పవర్ పాయింట్ ప్రజేంటషన్ ద్వారా కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. మండలాల వారీగా తహశీల్దార్లతో పెండింగ్ సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తహశీల్దారు కార్యాలయాల్లో ఒక ప్రణాళికాబద్ధంగా కార్యాచరణ రూపొందించుకుని పనిచేస్తే పెండింగ్ సమస్యలను సులభంగా పరిష్కరించవచ్చన్నారు. రెవెన్యూ సమస్యలపై ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన అమెండ్‌మెంట్ సర్క్యులర్స్‌ను క్షుణ్ణంగా అర్థం చేసుకోవాలన్నారు. త్వరలోనే పివోటి, ఆర్‌వోఆర్, ఇనాం, స్టేట్ యాక్టులు, 22ఎ, రీ సర్వే మొదలైన రెవెన్యూ అంశాలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఇక నుంచి ప్రతినెలా రెవెన్యూ అధికారుల కాన్ఫరెన్సు నిర్వహిస్తామన్నారు. తహశీల్దార్లు తమ కార్యాలయంలో అధికారులు వారికి కేటాయించిన విధులు సమర్థవంతంగా నిర్వహించేలా పర్యవేక్షించాలన్నారు. ఆన్‌లైన్ పోర్టల్‌పై అవగాహన పెంచుకోవాలన్నారు. డిటీలు, విఆర్‌వోలు, ఆర్‌ఐలు, రెవెన్యూ సిబ్బంది అందరూ బాధ్యతాయుతంగా పనిచేసి రెవెన్యూ సమస్యలను వేగంగా పరిష్కరించాలన్నారు. ఈ కాన్ఫరెన్సులో జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు, డిఆర్‌వో విజయ్‌కుమార్, ఆర్డీవోలు అనూష, పావని, రాజశేఖర్, సర్వే ల్యాండ్ రికార్డుల డిడి నాగశేఖర్, తహశీల్దార్లు, కలెక్టరేట్ అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలి : సత్యవేడు ఎమ్మెల్యే



**సత్యవేడు, (రాజధాని వార్తలు):** విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించేలా ఉపాధ్యాయ బృందం వారిని తీర్చిదిద్దాలని సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సూచించారు. శుక్రవారం సత్యవేడు నియోజకవర్గం కె.వి బి.పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 30 మంది విద్యార్థులు అమరావతిలోని ఏపీ అసెంబ్లీ సందర్శనకు వెళ్లారు. ఈ క్రమంలో అక్కడే సమావేశాల్లో పాల్గొం టున్న సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణరాజుతో మాట్లాడి విద్యార్థులు శాసనసభ కార్యకలాపాలను ప్రత్యక్షంగా వీక్షించే అవకాశం కల్పించారు. ఈ సందర్భంగా ఉప సభాపతి రఘురామ కృష్ణంరాజు సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంతో కలిసి విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటించి, అసెంబ్లీ నిర్వహణ, స్పీకర్, డిప్యూటీ స్పీకర్, ముఖ్యమంత్రి, మంత్రులు, అధికార, ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఎమ్మెల్యేల పాత్ర, చీఫ్ విప్ పనితీరు వంటి అంశాల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు మాట్లాడుతూ విద్యార్థులు కూడా భవిష్యత్తులో మంచి రాజకీయ నాయకులు కావాలని, రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. ఎమ్మెల్యే ఆదిమూలం విద్యార్థులకు అవసరమైన భోజనం, వసతులు ఏర్పాట్లను దగ్గరుండి చూసుకున్నారు. తమకు శాసనసభ కార్యకలాపాల పట్ల పూర్తి అవగాహన కల్పించిన ప్రభుత్వానికి, ప్రత్యేకంగా సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంకి విద్యార్థులు, ఉపాధ్యాయ బృందం ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# సీఎం చంద్రబాబు నాయుడుతో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి భేటి





**నెల్లూరు, (రాజధాని వార్తలు):** కోవూరు నియోజకవర్గంలోని అభివృద్ధి పనులు మరియు పెండింగ్‌లో ఉన్న ప్రజా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అమరావతిలోని క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని పలు ప్రధాన సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా రైతాంగ ప్రయోజనాల దృష్ట్యా కనిగిరి రిజర్వాయర్ ఆధునీకరణ పనులను త్వరితగతిన చేపట్టాలని కోరారు. అలాగే ముదివర్తి నుండి ముదివర్తి పాలెం వరకు కాజ్వే నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, గంగపట్నం పల్లిపాలెం గ్రామంలో ఉప్పుటేరు వంతెన నిర్మాణానికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ముఖ్యమంత్రికి సమర్పించిన వినతిపత్రంలో విన్నవించారు. వీటితో బుచ్చిరెడ్డిపాలెం ఫైర్ స్టేషన్‌కు అదనపు సిబ్బందిని నియామకంతో పాటు నిరుపేదల ఆరోగ్య సహాయానికి సంబంధించి పెండింగ్‌లో వున్న సీఎం రిలీఫ్ ఫండ్ దరఖాస్తులను పునఃపరిశీలించి వైద్య సహాయం ఫైళ్లను త్వరితగతిన క్లియర్ చేయాలని ముఖ్యమంత్రిని కోరారు. ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి విన్నవించిన అంశాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సానుకూలంగా స్పందించారు.

కనిగిరి రిజర్వాయర్ మరియు వంతెనల నిర్మాణానికి సంబంధించి వెంటనే అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే సిఎంఆర్‌ఎఫ్ ఫైళ్ల క్లియరెన్స్‌కు సంబంధించి సానుకూల నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

# ఆంధ్రప్రదేశ్‌లో ఆడపడుచుల పాలిట పెద్దన్న మా చంద్రన్న

**- మహిళా సంక్షేమంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే నంబర్ వన్ - అంగన్వాడీ, ఆశా కార్యకర్తలకు గ్రాట్యుటీ ఓ చారిత్రాత్మక నిర్ణయం - తల్లి విలువ తెలిసిన నాయకుడిగా తల్లికి వందనం పథకం ద్వారా 67 లక్షల మంది తల్లుల ఖాతాల్లో 10 వేల కోట్లు జమ చేసిన మహిళా పక్షపాతి చంద్రబాబు నాయుడు - 20 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో 3 కోట్ల ఉచిత గ్యాస్ సిలిండర్లు మరియు 43 కోట్ల మంది మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించాం - డ్వాక్రా మహిళల రుణ పరిమితిని 5 లక్షలకు పెంచాం - రాష్ట్రంలో మహిళలపై నేరాలు 3.8 శాతానికి తగ్గడం ఏపీలో మహిళా భద్రతకు నిదర్శనం - శాసనసభ సమావేశాలలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**



**నెల్లూరు, (రాజధాని వార్తలు):** ఒక సమాజం యొక్క అభివృద్ధి అనేది అక్కడ మహిళలు ఎంత గౌరవంగా భద్రంగా జీవిస్తున్నారనే దానిపైనే ఆధారపడి ఉంటుందని ఆ దిశగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్రాన్ని అద్భుతంగా ముందుకు తీసుకెళుతున్నారని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కొనియాడారు. శాసనసభ సమావేశాల సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేవలం 20 నెలల స్వల్ప కాలంలోనే మహిళా సంక్షేమంలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే ప్రథమ స్థానంలో నిలబడటం యాదృచ్ఛికం కాదని ఇది మహిళల పట్ల ముఖ్యమంత్రికి ఉన్న ప్రేమ, గౌరవం మరియు బాధ్యతకు నిదర్శనమని పేర్కొన్నారు. మహిళలకు అండగా నిలిచే ఒక పెద్దన్నలా చంద్రన్న నిలబడ్డారని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి అసెంబ్లీలో భావోద్వేగ ప్రసంగం చేశారు. పేద కుటుంబాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు పి4 పథకం ద్వారా 10 లక్షల బంగారు కుటుంబాలకు 50 వేల నుండి 2 లక్షల వరకు ఆర్థిక సాయం అందించడమే కాకుండా, డ్వాక్రా మహిళల రుణ పరిమితిని 2 లక్షల నుండి 5 లక్షలకు పెంచడం వంటి విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారని ఆమె సభలో గణాంకలతో సహా తెలిపారు. సమాజంలో వెనుకబడిన ఎస్సీ, ఎస్టీ మహిళలు కూడా ఆర్థికంగా ఎదగాలనే లక్ష్యంతో వారికి 5 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు మంజూరు చేశారని ఆమె గుర్తు చేశారు. తల్లి విలువ తెలిసిన నాయకుడిగా తల్లికి వందనం పథకం ద్వారా 67 లక్షల మంది తల్లుల ఖాతాల్లో 10 వేల కోట్లను నేరుగా జమ చేసి ప్రతి ఇంట్లో ఆనందాన్ని నింపారని ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి ప్రశంసించారు. మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం వల్ల ఇప్పటివరకు సుమారు 43 కోట్ల మంది మహిళలు లబ్ధి పొందారని అలాగే వంటింటి భారాన్ని తగ్గించేందుకు 3 కోట్ల ఉచిత గ్యాస్ సిలిండర్లను పంపిణీ చేశారని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి వివరించారు. అంగన్వాడీ వ్యవస్థను బలోపేతం చేస్తూ 5 వేల మినీ అంగన్వాడీలను మెయిన్ అంగన్వాడీలుగా అప్‌గ్రేడ్ చేయడంతో పాటు అంగన్వాడీ మరియు ఆశా కార్యకర్తలకు గ్రాట్యుటీ ప్రకటించిన ఘనత కూటమి ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. మహిళల సొంతింటి కల నెరవేరుస్తూ ఇప్పటికే 3 లక్షల ఇళ్లు అందించామని రాబోయే ఉగాదికి మరో లక్ష గృహ ప్రవేశాలు జరగబోతున్నాయని ఆమె వెల్లడించారు. కేవలం ఆర్థిక సహాయమే కాకుండా మహిళల భద్రత విషయంలో కూడా ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరిస్తోందని దీనివల్ల రాష్ట్రంలో మహిళలపై నేరాలు 3.81 శాతం, ఆత్మగౌరవానికి భంగం కలిగించే ఘటనలు 7.7 శాతం తగ్గాయని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి గణాంకాలతో సహా వివరించారు. చంద్రన్న పాలనలో మహిళలు కుటుంబానికి, సమాజానికి కేంద్ర బిందువుగా మారారని అందుకే రాష్ట్రంలోని ప్రతి మహిళా మాకు పెద్దన్న ఉన్నాడు..మన చంద్రన్న ఉన్నాడు అని గర్వంగా చెప్పుకుంటోందని ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి 20 నెలల కూటమి ప్రభుత్వ పాలనలో మహిళల భద్రత మరియు సంక్షేమ పథకాలను శాసనసభలో తన ప్రసంగం ద్వారా వెల్లడించారు.

# రేషన్ పంపిణీలో పారదర్శకత ఉండాలి

**- జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి**



**గరుగుబిల్లి (రాజధాని వార్తలు):** కార్డుదారులకు పంపిణీ చేసే రేషన్‌లో పారదర్శకతను పాటించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి తెలిపారు. జిల్లా పర్యటనలో భాగంగా గరుగుబిల్లి మండలంలోని శివ్వాం మరియు గొట్టివలస గ్రామాల్లో గల ప్రభుత్వ చౌకధరల దుకాణాలను జాయింట్ కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణాల్లోని స్టాక్ రిజిస్టర్లు, సరుకుల నిల్వలు మరియు బయోమెట్రిక్ విధానాన్ని ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. కార్డుదారులకు పంపిణీ చేస్తున్న బియ్యం మరియు ఇతర నిత్యావసర వస్తువుల నాణ్యతను జె.సి.స్వయంగా పరిశీలించారు. నాణ్యతలో ఎటువంటి రాజీ పడకూడదని డీలర్లను ఆదేశించారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న రేషన్ సరుకులు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సక్రమంగా అందాలని, సరుకులు పక్కదారి పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ పర్యటనలో భాగంగా గ్రామస్తులతో మాట్లాడి, రేషన్ పంపిణీలో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని అడిగి తెలుసుకు న్నారు. తూకంలో తేడాలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ-పాస్ యంత్రాల పనితీరును మరియు స్టాక్ రిజిస్టర్లను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని డీలర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక రెవెన్యూ అధికారులు, పౌర సరఫరాల శాఖ సిబ్బంది మరియు గ్రామ సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


# సంపాదకీయం

## భారత్ నైతిక ఔన్నత్యం ఏమైనట్టు?

పశ్చిమాసియాలో కోటి మంది భారతీయులు జీవనోపాధి పొందుతున్నారు. పాకిస్థాన్‌తో సంబంధం లేకుండా అఫ్ఘాన్, మధ్యాసియాకు సరుకుల రవాణా సదుపాయాలు కల్పించే ఇరాన్‌లోని చాబహార్ ఓడరేవు అభివృద్ధికి భారత్ పెద్ద ఎత్తున ఆర్థిక సహాయం సమకూరుస్తోంది. అయినా పశ్చిమాసియాలో ఇజ్రాయెల్ లక్ష్యాలను భారత్ అవకాశవాదంతో ఆమోదించిన దృష్ట్యా ఆ కీలక ప్రాంత వ్యవహారాలను ప్రభావితం చేయగల నైతిక పలుకుబడిని భారత్ కోల్పోయింది. మరో యుద్ధం ప్రారంభమయింది. ప్రచండంగా ఉధృతమవుతోంది. ఈ సమర సంక్షోభ సూత్రకర్త ఇజ్రాయెల్ కాగా యుద్ధ ప్రణాళికను అమలు పరుస్తోన్న దేశం అమెరికా. ఇరాన్ ఇప్పటికే అణ్వాయుధాలను అభివృద్ధిపరచుకున్నదని, అమెరికాపై దాడులకు సైతం సంసిద్ధమవుతోందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఇజ్రాయెల్ నూరిపోసింది. తక్షణమే యుద్ధ చర్య చేపట్టకపోతే ఇరాన్ నుంచి అణ్వాయుధ దాడికి గురికావలసి ఉంటుందని ఇజ్రాయెల్ హెచ్చరించింది. నిజమేమిటి? వర్గీకృత సమాచారం (జాతీయ భద్రతకు సంబంధించిన అత్యంత రహస్య విషయాలు) అందుబాటులో ఉన్న ఉన్నతస్థాయి అధికారులు అమెరికాకు ఇరాన్ నుంచి అణ్వాయుధ దాడుల సంభావ్యతను నిర్ద్వంద్వంగా తోసిపుచ్చారని ‘ది వాల్‌స్ట్రీట్ జర్నల్’ వెల్లడించింది. అయినప్పటికీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇజ్రాయెల్ తోడ్పాటుతో ఇరాన్‌కు వ్యతిరేకంగా పూర్తిస్థాయి యుద్ధాన్ని ప్రారంభించారు. ఇరాన్ నుంచి అమెరికాకు అణ్వాయుధ దాడి ముప్పు అనేది ఒక పచ్చి అబద్ధం. గతంలో ఇరాక్‌కు వ్యతిరేకంగా ఇటువంటి నిరాధార వదంతుల ప్రచారం జరిగింది. నాటి ఇరాక్ నియంత సద్దాం హుస్సేన్ సామూహిక జనహనన మారణాయుధాలను సమకూర్చుకున్నాడన్న ఆరోపణతో 2003లో అమెరికా అధ్యక్షుడు జార్జి బుష్ ఆ దేశాన్ని ఆక్రమించుకున్నాడు. లిబియా నియంత గడాఫీ పెద్ద ఎత్తున పౌరులను హతమార్చేందుకు పథకాలు సిద్ధం చేసుకున్నాడనే ప్రచారం అమెరికన్ మీడియాలో జరిగింది. లిబియాలో సంక్షోభాన్ని నివారించేందుకు ఆ దేశంలో సైనిక జోక్యానికి 2011లో అధ్యక్షుడు బరాక్ ఒబామా ఆదేశించారు. వెనెజువెలాలో ‘పాలన మార్పు’కై మన్రో సిద్ధాంతాన్ని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మళ్లీ తలకెత్తుకున్నాడు. ఇరాన్‌కు వ్యతిరేకంగా యుద్ధాన్ని ప్రారంభించేందుకు ఆ సిద్ధాంతాన్ని పశ్చిమాసియాకు కూడా వర్తింపజేశాడు. గతంలో ఇరాక్, లిబియాలో, ఇప్పుడు ఇరాన్‌లో అమెరికా సైనిక జోక్యాలు ఎంతమాత్రం చట్టబద్ధమైనవి కావు. అమెరికా కాంగ్రెస్ అనుమతి లేకుండా మరో దేశంపై యుద్ధాన్ని ప్రకటించే అధికారం అమెరికా అధ్యక్షుడికి లేదు. ఈ నిబంధన ప్రకారం ఇరాక్, లిబియా, ఇరాన్‌లో సైనిక జోక్యాలు పూర్తిగా అక్రమమైనవి. ఇటువంటి సైనిక జోక్యాలు ఐక్యరాజ్య సమితి అధికార పత్రం (చార్టర్)కు కూడా వ్యతిరేకమైనవి. ఈ సైనిక జోక్యాలు పూర్తిగా న్యాయవిరుద్ధమైనవి. ఒక సార్వభౌమిక దేశంలో పాలన మార్పునకు పూనుకునేందుకు మరే దేశానికీ అధికారం లేదు. మరో దేశంలో పాలన మార్పునకు పూనుకోవడం అంతర్జాతీయ న్యాయసూత్రాలకు విరుద్ధమైనది. ఉక్రెయిన్‌కు వ్యతిరేకంగా రష్యా చేస్తున్న యుద్ధం ఎంతగా న్యాయ విరుద్ధమైనదో, వెనెజువెలా అధ్యక్షుడు మదురోను అమెరికా కిడ్నాప్ చేయడం కూడా అంతే న్యాయ విరుద్ధమైనది. ఇరాన్ అధినేత అయతొల్లా ఖమేనీని, ఆయన సహచర నాయకులను ఇజ్రాయెల్ హతమార్చడం కూడా అంతే న్యాయ విరుద్ధమైనదని మరి చెప్పనవసరం లేదు. ఖమేనీ మరణం పట్ల భారత్ ఆరు రోజుల తరువాత మాత్రమే సంతాపం వ్యక్తం చేసింది! ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటీవల ఇజ్రాయెల్ పార్లమెంటులో ప్రసంగిస్తూ ‘హమాస్ అనాగరిక దాడిలో ఆప్తులను కోల్పోయిన’ ఇజ్రాయెలీ కుటుంబాలకు భారతదేశం తరఫున సానుభూతి తెలిపారు. ఈ సంక్షోభ సమయంలోను, ఆ తరువాత కూడా ఇజ్రాయెల్‌కు భారత్ బాసటగా ఉంటుందని’ ఆయన ప్రకటించారు. అయితే గాజాలోని పాలస్తీనియన్ల ఆవాసాలను ఇజ్రాయెల్ సైన్యం పూర్తిగా మట్టుబెట్టి వేలాది కుటుంబాలను పూర్తిగా నిరాశ్రయులను చేసిన ఘోర చర్యలను ఆయన మాటమాత్రంగానైనా ఖండించలేదు. ఎటువంటి కవ్వింపు లేకుండానే హమాస్ పాల్పడిన దాడిలో 1219 మంది ఇజ్రాయెలీలు చనిపోయిన మాట వాస్తవమే. అయితే గాజాలో ఇజ్రాయెల్ సైనిక దాడుల్లో 70 వేల మంది పాలస్తీనియన్లు హతమారిపోయిన విషయాన్ని మోదీ ఎలా విస్మరించారు? ప్రధాని మోదీ ఫిబ్రవరి 25న ఇజ్రాయెల్ పార్లమెంటులో ప్రసంగించారు. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ యుద్ధం ఫిబ్రవరి 28న ప్రారంభమయింది. పలు అరబ్ దేశాలలోని అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ ప్రతి దాడులు చేసింది. ఇరాన్‌పై తమ సైనిక దాడులు మూడు లేదా నాలుగు వారాలు, ఇంకా అంతకంటే ఎక్కువ కాలం కొనసాగవచ్చని ట్రంప్ ప్రకటించాడు. ఇజ్రాయెల్‌కు ఆయన పూర్తి మద్దతు నిస్తున్నారు. దీంతో ఆ యుద్ధం అరబ్ దేశాలకు వ్యాపించకుండా నిరోధించేందుకు పూనుకునే అవకాశం భారత్‌కు లేకుండా పోయింది. శాంతి సాధనకు అవసరమైన నైతిక అధికారాన్ని భారత్ కోల్పోయింది. ఇరాన్‌లో పాలన మార్పును సాధించడమే అమెరికా, ఇజ్రాయెల్‌ల ప్రధాన లక్ష్యం. ఆ లక్ష్యంతోనే ఆ ఉభయ దేశాలు ఇరాన్‌పై యుద్ధానికి ఉపక్రమించాయి. అయితే ఒక దేశంలో పాలన ఎంత ఘోరంగా ఉన్నప్పటికీ బల ప్రయోగంతో ఆ పాలనను మార్పు చేసేందుకు మరో దేశానికి ఎటువంటి హక్కూ ఉండదు. ఒక దేశంలో పాలన మార్పునకు మరో దేశం పూనుకోవడం అంతర్జాతీయ న్యాయ సూత్రాలకు పూర్తిగా విరుద్ధం.

# జీవిఎంసి టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్‌కు 12 వినతులు

**- ఎల్.ఆర్.ఎస్, బి.పి.ఎస్ మంజూరు ప్రక్రియ వేగవంత చేయండి - అడ్వర్టైజ్మెంట్ టాక్స్‌ల వసూళ్ళపై దృష్టి సారించండి : జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్**



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమంలో 12 వినతులు స్వీకరించడమైనదని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ తెలిపారు. శుక్రవారం ఆయన జీవీఎంసీ ప్రధాన కార్యాల యం సమావేశం మందిరంలో చీఫ్ సిటీ ప్లానర్ ఎ.ప్రభాకారరావు, సిపిలు, డీసీపీలు, ఏసీపీలతో కలిసి ప్రత్యేకంగా టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జీవీఎంసీలో ప్రతి సోమవారం నిర్వ హిస్తున్న పిజిఆర్ఎస్ కార్యక్రమంలో జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి అధికంగా ఫిర్యాదులు నమోదవుతున్నందున, జివిఎంసి పట్టణ ప్రణాళికా విభాగానికి సంబంధించి ప్రజల నుండి ఫిర్యాదులు/ వినతులను స్వీకరించేందుకు గానూ ప్రత్యేకంగా ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అన్నారు. శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరమ్ కార్యక్రమానికి సంబంధించి 12 వినతులు స్వీకరించడం జరిగినదని, అందులో ముఖ్యంగా మధురవాడ జోన్ కు 02, ఈస్ట్ జోన్ కు 04, నార్త్ జోన్‌కు 01, వెస్ట్ జోన్‌కు 01, పెందుర్తి జోన్‌కు 03, గాజువాక జోన్‌కు 01 వినతులు వచ్చాయని తెలిపారు. స్వీకరించిన వినతులను /ఫిర్యాదులను నిర్ణీత సమయంలో టౌన్ ప్లానింగు అధికారులు వెంటనే స్పందించి పరిష్కరించాలని ఆదేశించడమైనదన్నారు. అనంతరం కమిషనరు మాట్లాడుతూ జివిఎంసి పరిధిలో ఎలాంటి అనధికార నిర్మాణాలు జరుగుచున్నా, నిబంధనలను ఉల్లంఘించి భవనాలు నిర్మించినా, భవన నిర్మాణ వ్యర్థాలపై, టౌన్ ప్లానింగు విభాగంపై, ఎలాంటి ఫిర్యాదులపై ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ఫిర్యాదులను నిర్ణీత సమయంలో విభాగాధిపతులు పరిష్కరించాలని, స్వీకరించిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ చేపట్టాలని, ప్రతివారం అదే ఫిర్యాదులు ప్రజలు సమర్పించకుండా ఆయా సమస్యలను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, వచ్చిన ఫిర్యాదులను దిగువ స్థాయి సిబ్బంది నుండి పై అధికారి వరకు వివరణ అడిగి తెలుసుకొని వచ్చిన ఆర్జీని తక్షణమే పరిష్కారమయ్యే విధంగా చూడాలని టౌన్ ప్లానింగ్ అధికారులను, సిబ్బందిని కమిషనరు ఆదేశించారు. అలాగే అడ్వర్టైజ్మెంట్ టాక్స్ డిమాండు, వసూళ్ళుపై, ఎల్ఆర్ఎస్, బిపిఎస్ ధరఖాస్తుల మంజూరు ప్రక్రియపై ఆరాతీసి అడ్వర్టైజ్మెంట్ టాక్స్ ఇప్పటివరకు ఎంత వసూలు అయిందని, కొత్తగా పన్ను వేయవలసినవి ఎన్ని గుర్తించారని పట్టణ ప్రణాళికా విభాగం అధికారులను అడిగి తెలుసుకున్నారు. దుకాణాలతో పాటు ఇతర అడ్వర్టైజ్మెంట్ యొక్క డిమాండ్లను తయారుచేసి నిర్ణీత కాలంలో అడ్వర్టైజ్మెంట్ పన్నులు వసూలు చేయాలని, అలాగే అడ్వర్టైజ్మెంట్ ఏజెన్సీల యొక్క హోర్డింగ్‌ల అడ్వర్టైజ్మెంట్ టాక్స్‌లను నిర్ణీత కాలంలో వసూళ్ళు చేయాలని చీఫ్ సిటీ ప్లానర్‌ను ఆదేశించారు. ఎల్.ఆర్.ఎస్, బిపిఎస్ ధరఖాస్తుల మంజూరుకై సంబంధిత ఆస్తులను స్వయంగా పరిశీలించి మంజూరు ప్రక్రియను వేగవంత చేయాలని టౌన్ ప్లానింగు అధికారులను ఆదేశించారు. పట్టణ ప్రణాళికా విభాగమునకు సంబంధించి ఫిర్యాదులు, అర్జీలు మొదలైనవి ప్రతి శుక్రవారం టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం కార్యక్రమంలో ప్రజలు నమోదు చేసుకోవచ్చునని కమిషనర్ తెలిపారు.

# బాక్సాఫీస్ వద్ద ‘రాయుడు గారి తాలూకా’ సందడి : చిన్న సినిమా.. పెద్ద హిట్!





**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** తెలుగు చిత్ర పరిశ్రమలో కథాబలం ఉన్న చిన్న సినిమాలకు ప్రేక్షకులు ఎప్పుడూ బ్రహ్మరథం పడ తారని మరోసారి నిరూపితమైంది. ఉలిశెట్టి మూవీస్ బ్యానర్‌పై శ్రీనివాస్ ఉలిశెట్టి, సత్య ఈషా జంటగా నటించిన ‘రాయుడు గారి తాలూకా’ చిత్రం శుక్రవారం ఘనంగా విడుదలై, మొదటి ఆట నుండే సూపర్ హిట్ టాక్‌ను సొంతం చేసుకుంది. కొత్తద నంతో కూడిన కథ, ఉత్కంఠభరితమైన స్క్రీన్ ప్లే ప్రేక్షకులను కట్టిపడేస్తున్నాయి.

**ఉర్రూతలూగించిన సస్పెన్స్..అద్భుతమైన క్లైమాక్స్!**

దర్శకుడు కొర్రపాటి నవీన్ తెరకెక్కించిన ఈ చిత్రం ఆద్యంతం ఆసక్తికరంగా సాగుతుంది. ముఖ్యంగా కథలో ఎప్పుడు ఏం జరుగుతుందో ఊహకందని విధంగా సాగే స్క్రీన్ ప్లే సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. క్లైమాక్స్ సన్నివేశాలు ప్రేక్షకుల అంచనాలకు మించి ఉండటంతో థియేటర్లు చప్పట్లు, కేరింతలతో హోరెత్తుతున్నాయి.

**విశాఖలో చిత్ర యూనిట్ సందడి**

సినిమా విడుదల పురస్కరించుకొని చిత్ర యూనిట్ విశాఖపట్నంలోని వెంకటేశ్వర థియేటర్‌లో సందడి చేసింది. హీరో శ్రీనివాస్ ఉలిశెట్టి, ఇతర నటీనటులు ప్రేక్షకులతో కలిసి సినిమా వీక్షించారు. ఈ సందర్భంగా హీరో శ్రీనివాస్ మాట్లాడుతూ.. “మా కష్టానికి ప్రతిఫలం లభించింది. నేను మాట్లాడటం కంటే, సినిమా చూసి బయటకు వస్తున్న ప్రేక్షకుల కళ్లల్లో కనిపిస్తున్న ఆనందమే మా సక్సెస్” అని భావోద్వేగంగా పేర్కొన్నారు. నగేష్ గౌరేష్ అందించిన నేపథ్య సంగీతం సస్పెన్స్ సీన్లను ఎలివేట్ చేసిందని గౌతమ్ విజువల్స్ సినిమాకు రిచ్ లుక్ ఇచ్చాయన్నారు..హీరో శ్రీనివాస్, హీరోయిన్ సత్య ఈషా జంట చూడముచ్చటగా ఉండటమే కాకుండా పరిణతి చెందిన నటనను కనబరిచారని ప్రేక్షకులు చెబుతున్నారు పలాసా రామారావు,అమ్మరాజు, రమణ రెడ్డి, రవి శెట్టి, పైడిరాజు, నాగరాజు, శ్రీహరి, సుమన్, కిట్టయ్య, ఆర్కే నాయుడు, ఫణి స్వామి,సృజన తదితరులు తమ పాత్రలకు పూర్తి న్యాయం చేశారు.

సినిమా చూసిన ప్రముఖులు సైతం ఇదొక ‘ఫుల్ సస్పెన్స్ ప్యాక్డ్ ఎంటర్టైనర్’ అని ప్రశంసలు కురిపిస్తున్నారు. వీకెండ్ కావడంతో ఈ సినిమా మరిన్ని వసూళ్లు సాధించే అవకాశం ఉందని ట్రేడ్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. మాటలు సూర్య, మేకప్ సంజన, కొరియోగ్రఫీ సంజు మాస్టర్.

# కేజీహెచ్‌లో ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు

**- కేకు కట్ చేసిన డిప్యూటీ సూపరింటెండెంట్ - ఏపీ జిఈఏ ఆధ్వర్యంలో వేడుకలు**



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** కింగ్ జార్జ్ ఆసుపత్రిలో మహిళా దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ మహిళా విభాగం, నర్సింగ్ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ మహిళా దినోత్సవ వేడుకలలో డిప్యూటీ సూపర్డెంట్ డాక్టర్ ఎం.చంద్రశేఖర్ నాయుడు పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలంతా సంపూర్ణ ఆరోగ్యం ఉండాలని, ముఖ్యంగా నర్సింగ్ సిబ్బంది ఆరోగ్యంగా ఉంటేనే ఆసుపత్రికి వచ్చే రోగులకు సంపూర్ణ వైద్య సేవలు అందుతాయన్నారు. రోగులకు వైద్య సేవలు అందించే విషయంలో నర్సింగ్ సిబ్బంది సేవలు ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేడ్ 2 నర్సింగ్ సూపరింటెండెంట్లు అమ్మనమ్మ, ఓపిఎల్ కుమారి, ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు డి.రాజశేఖర్ రెడ్డి, నగర శాఖ అధ్యక్షులు జైతు రవీంద్రనాథ్, ఉపాధ్యక్షురాలు, సీనియర్ హెడ్ నర్స్ వి.ఉషారాణి, డి.లక్ష్మి, ట్రెజరర్ సందీప్తి, యూనియన్ వైస్ ప్రెసిడెంట్లు పవన్ కుమార్, శాంతి స్వరూప్, ఐ.గోవిందరావు, పలువురు స్టాఫ్ నర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ : తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు



**సామర్లకోట, (రాజధాని వార్తలు):** సామర్లకోట తెదేపా కార్యాలయంలో శుక్రవారం పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మకాయల చినరాజప్ప ఆదేశాల మేరకు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. దీనిలో తెదేపా జిల్లా ఉపాధ్యక్షులు నిమ్మకాయల రంగనాగ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి నేతలు, అధికారులు సమన్వయంతో కృషి చేయాలన్నారు. ఇళ్ల స్థలాలు, రేషన్ కార్డులు, పింఛన్ల కోసం సుమారు 20 మంది ప్రజలు దరఖాస్తులు అందజేశారు. ఈ వినతులన్నీ ఆయా శాఖలకు అందించడం ద్వారా ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్టు ఆయన చెప్పారు. తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షులు బదుగు శ్రీకాంత్, గౌరవ అధ్యక్షులు అడబాల కుమార స్వామి, భీమేశ్వర ఆలయ ధర్మకర్తల మండల్ చైర్మన్ కంటే జగదీష్ మోహన్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ యార్లగడ్డ రవిచంద్ర ప్రసాద్, కౌన్సిలర్ బలుసు వాసు, నాయకులు వల్లూరి దొరబాబు, అందుగల జార్జి చక్రవర్తి, నూనె రామారావు, పట్టణ మహిళా అధ్యక్షురాలు రామలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# మరిడమ్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు



**పెద్దాపురం, (రాజధాని వార్తలు):** పెద్దాపురం పట్టణంలో కొలువై ఉన్న శ్రీ మరిడమ్మ అమ్మవారి ఆలయంలో శుక్రవారం శ్రీ మరిడమ్మ అమ్మవారికి బంగారు, వెండి పుష్పలతో పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణ అధికారిణి, దేవదాయ శాఖ సహాయ కమిషనర్ కే విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు మరిడమ్మ అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఉదయం అమ్మవారికి పంచామృత అభిషేకం జరిపి బంగారు, వెండి పుష్పములతో ఆసాదులు ప్రత్యేక పూజ, అర్చన కార్యక్రమములు చేపట్టారు. పూజలో భాగంగా వేద పారాయణ చేపట్టగా భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పూజల పాల్గొన్న భక్తులకు పులిహోర ప్రసాద వితరణ చేపట్టారు. ఈ పూజల్లో ఆలయ సిబ్బంది, అర్చకులు భక్తులకు సేవలు అందించారు.

# గొడ్డటిపాలెంలో స్వచ్ఛ రథం కార్యక్రమం : చెత్తకు బదులు నిత్యావసర వస్తువులు



**కరప, (రాజధాని వార్తలు):** కరప మండలం, గొడ్డటిపాలెంలో శుక్రవారం అధికారులు, నాయకులు స్వచ్ఛ రథం కార్యక్రమాన్ని నిర్వహించారు. పొడి చెత్తను అందించి నిత్యావసర వస్తువులు పొందాలని, తడి, పొడి చెత్తను వేరు చేయాలనే అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం చేపట్టారు. ప్లాస్టిక్ బాటిళ్లు, అట్టపెట్టెలు, పాడైన ఎలక్ట్రానిక్ వస్తువుల వంటి పొడి చెత్తను స్వచ్ఛ రథానికి ఇచ్చిన వారికి నిత్యావసర వస్తువులు అందజేస్తున్నారు. తడి, పొడి చెత్తను సంపద సృష్టి కేంద్రాలకు తర లించి ఎరువులుగా తయారు చేస్తామని అధికారులు తెలిపారు. ఈ ఎరువులను నర్సరీలు, వ్యవసాయ భూముల్లో ఉపయోగించవచ్చు. చెత్తను వేరు చేసి నిర్వహణ చేయడం ద్వారా గ్రామాలను చెత్త రహి తంగా అభివృద్ధి చేయవచ్చని అధికారులు తెలిపారు. గ్రామ పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, అం దరూ సహకరించాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గోన అనుష ఆంజనేయులు, కార్యదర్శి త్రిపుర శంకర్, జనసేన అధ్యక్షుడు వీరం రెడ్డి ముత్యాలరావు, టిడిపి అధ్య క్షుడు ఉమా, వాసంశెట్టి సురేష్, సీనియర్ నాయకులు వాసంశెట్టి సూర్యనారాయణ, గంజా రాంబాబు, చోడబత్తుల మణికంఠ, వార వీరభద్రరావు, అంగన్వాడి, ఆశా కార్యకర్తలు, ఇతర శాఖల ఉద్యోగులు, పంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# హిట్‌తో సంబంధం లేకుండా కింగ్ ఛాన్స్!



యువ సామ్రాట్ నాగ చైతన్య కథానాయకుడిగా కార్తీక్ దండు దర్శకత్వంలో 'వృషకర్మ' అనే మిస్టికల్ థ్రిల్లర్ తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. సినిమాపై ఆద్యంతం ఆసక్తికర చర్చ జరుగుతోంది. అంచనాలు భారీగా ఉన్నాయి. ఇలాంటి జానర్‌లో సినిమా చేయడం చైతన్యకు ఇదే తొలిసారి. సినిమాపై చై ఎంత కాన్ఫిడెంట్‌గా ఉన్నాడు? అన్నది చెప్పడానికి మొన్నటి గ్లింప్స్ ఈవెంట్ చక్కటి ఉదహారణ. సినిమా రిలీజ్‌కు ముందు తన కెరీర్‌లో ఉత్తమ చిత్రంగా నిలుస్తుందని ప్రకటించాడు. అటే ఎంత నమ్మకం లేకపోతే చై ఆ ప్రకటన చేస్తాడు. ఇంతవరకూ ఏ సినిమా విషయంలో చైతన్య ఇలాంటి ప్రకటన చేయలేదు. దీంతో 'వృషకర్మ'పై అంచనాలు రెట్టింపు అవుతున్నాయి. పైగా 'విరూపాక్ష' తర్వాత కార్తీంద్ దండు తెరకెక్కిస్తోన్న చిత్రం ఇదే కావడం విశేషం. 'విరూపాక్ష' ఏకంగా 90 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టిన సంగతి తెలిసిందే. ఆ తర్వాత ఎంతో లాంగ్ గ్యాప్ తీసుకుని మరీ 'వృషకర్మ'ను తెరకెక్కిస్తున్నారు. సుకుమార్ ఈ సినిమా నిర్మాణంలో భాగమవ్వడం సినిమాకు అదనంగా కలిసొచ్చే అంశం. ఇలా ఎన్నో కారణాలు 'వృశకర్మ'ను ఆద్యంతం హైలైట్ చేస్తున్నాయి. అదే నమ్మకంతో కింగ్ నాగార్జున కార్తీక్ విషయంలో మరో స్టెప్ తీసుకున్నట్లు తెలుస్తోంది. రెండవ కుమారుడు అఖిల్‌తో ఓ సినిమా చేయమని నాగ్ అడిగారుట. అందుకు కార్తీక్ కూడా తప్పకుండా అంటూ ప్రామిస్ చేసాడట. ఆ చిత్రాన్ని నాగార్జున అన్నపూర్ణ స్టూడియోస్లోనే నిర్మిస్తానని..బయట నిర్మాతలెవరికీ ఛాన్స్ ఇవ్వను అని ఓపెన్‌గా చెప్పేసారుట. మరి ఇందులో నిజమెంతో తేలాలి. సాధారణంగా నాగార్జున ఏ డైరెక్టర్‌ను తనతో గానీ, అకిల్‌తో గానీ, చైతన్యతో గానీ సినిమాలు చేయండని అడగరు. కానీ నాగ చైతన్య వరుస ఫ్లాప్‌ల్లో ఉన్న సమయంలో దగ్గరకు వెళ్లి ఏ డైరెక్టర్‌ని అయినా పిలిపించమంటావా? అని నాగ్ అడిగారు. అందుకు చైతన్య ఎంతమాత్రం ఒప్పుకోలేదు. తన డైరెక్టర్లను తానే సెలక్ట్ చేసుకుంటానని చెప్పాడు. అప్పటి నుంచి నాగార్జున డైరెక్టర్ల విషయంలో ఇన్వాల్వ్ అవ్వడం లేదు.

తాజాగా కార్తీక్ దండు విజయాలు చూసే ప్రతిభావంతుడైన దర్శకుడిని కాంపౌండ్ దాటనివ్వడం ఎందుకని ముందుగానే లాక్ చేసే ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది. అన్నీ అనుకున్నట్లు జరిగితే కార్తీక్ దండు తదుపరి సినిమా అఖిల్‌తో చేసే అవకాశాలున్నాయి. ప్రస్తుతం నాగార్జున హీరోగా తమిళ దర్శకుడు 'రా' కార్తీక్ దర్శకత్వంలోఓ సినిమా తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. మైసూర్‌లో షూటింగ్ జరుగుతుంది. అక్కడ షూట్ అనంతరం తిరిగి యధావిధిగా హైదరాబాద్ షూట్ మొదలవుతుంది.

# చెడు చేసే వాళ్లని కర్మ చూసుకుంటుంది!



విక్షణ పాత్రలకు కేరాఫ్ అడ్రస్‌గా నిలిచిన నటి వరలక్ష్మీ శరత్ కుమార్ తొలిసారి డైరెక్టర్‌గా మారి ఆమె చేసిన ఫస్ట్ ఫిల్మ్ 'సరస్వతి'. ప్రియమణి, ప్రకాష్ రాజ్, కిషోర్, శ్రీకాంత్ అయ్యంగార్, సప్తగిరి కీలక పాత్రల్లో నటించారు. ప్రచార చిత్రంతో ఆసక్తిని రేకెత్తించిన ఈ సినిమా మార్చి 6న ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఈ మూవీకి సాయి మాధవ్ బుర్రా స్టోరీ అందించారు. సినిమా విశ్రమ ఫలితాన్నిచ్చింది. ఈ నేఫథ్యంలోనే రైటర్ సాయి మాధవ్ బుర్రా సోషల్ మీడియా వేదికగా సంచలన ఆరోపణలు చేశారు. నా కథని మానభంగం చేశారని, నేను అందించిన కథతో సినిమా ప్రారంభించి తరువాత కథ మార్చేశారని, కనీసం తనకు మార్పుల విషయం చెప్పలేదని ఆరోపించారు. అయితే ఆయన ఆరోపణలపై వరలక్ష్మీ శరత్‌కుమార్ తాజాగా స్పందించారు. సాయి గారు ఒక్క సిట్టింగ్‌కు కూడా రాలేదన్నారు. ఆయన బిజీగా ఉన్నారు. పెద్ద సినిమాలు చేస్తున్నారు. ఒక సెన్సిటీవ్ ఇష్యూ పైన 'రేప్' అనే వర్డ్ మీలాంటి వాళ్ల నోటి నుంచి రావడం బాగాలేదు. మనం వాడే పదాలు జాగ్రత్తగా కొంచెం చూసుకుని మాట్లాడాలి' అన్నారు. మీరు కథ మార్చినప్పుడు సాయి గారికి చెప్పే ప్రయత్నం చేశారా? అని మీడియా పర్సన్ ప్రశ్నిస్తే.. నేను మొదటి నుంచి చెప్తూనే ఉన్నాను క్లైమాక్స్ మార్చాలి అని. మీ అందరికీ నచ్చిన క్లైమాక్స్ ట్విస్ట్ నాది. అది మార్చింది నేనే. ఆ ట్విస్ట్‌కి థియేటర్లలో అందరూ చప్పట్లు కొడుతున్నారు' అని చెప్పుకొచ్చింది. అయితే మీరు కథ విన్నప్పుడు 'మహారాజా' కానీ, 'క్షణం' లాంటి సినిమాల ఫ్లేవర్‌లో ఉందని అనిపించలేదా? అని అడిగిన ప్రశ్నకు షాకింగ్ రిప్లై ఇవ్వడం గమనార్హం. 'నేను ఈ కథ విన్నప్పుడు 'మహారాజా' సినిమా ఇంకా రిలీజ్ కాలేదు. ఈ కథని నేను 'క్రాక్' సినిమా టైమ్‌లో విన్నాను. నేను కర్మని నమ్ముతాను. చెడు చేసేవాళ్లకి కర్మ చూసుకుంటుంది. నా చుట్టూ ఉంటూ నాతో ఇన్ని సంవత్సరాలు ఉండి నాకే ద్రోహం చేశారు. పరవాలేదు. ధైర్యంగా ఉండండి హ్యాపీగా ఉండండి కర్మ చూసుకుంటుంది' అంటూ ఫైర్ అయింది వరలక్ష్మీ శరత్ కుమార్.

ఈ ఎంటైర్ ఎపిసోడ్‌లో వరలక్ష్మీ వెర్షన్ చూస్తుంటే సాయి మాధవ్ బుర్ర తప్పు చేశారనే భావన కలుగులోంది. కారణం ఆయన ఫుల్ బైండ్ స్క్రిప్ట్ ఇవ్వలేదని, కేవలం వాయిస్ నోట్ మాత్రమే పంపించారని, నేను దానిలోని కాన్సెప్ట్‌ను మాత్రమే తీసుకుని కష్టపడి స్క్రిప్ట్ పూర్తి చేసుకున్నానని వరు చెబుతోంది. అదే నిజమైతే తప్పు ఎవరిది అన్నది అందరిలో క్లారిటీ వచ్చేస్తుంది. మరి తాజాగా వరలక్ష్మీ శరత్ కుమార్ వివరణపై బుర్రా సాయిమాధవ్ స్పందిస్తారా?.. నా వెనకే ఉండి నాకే ద్రోహం తలపెట్టిన వాళ్లని కర్మ వదిలి పెట్టదు అన్న వరలక్ష్మి కామెంట్‌లని లైట్ తీసుకుంటారా? అన్నది సాయి మాధవ్ బుర్రా స్పందించేంత వరకు వేచి చూడాల్సిందే.

# ధురంధర్ 2.. తొలి తెలుగు హీరోగా అడివి శేష్!



పాన్ ఇండియా మార్కెట్‌లో పెద్ద సినిమాలు విడుదలకు వస్తున్న సమయంలో చిన్న, మీడియం రేంజ్ సినిమాలు తమ రిలీజ్ డేట్లు మార్చుకోవడం సాధారణమే. తాజాగా ఇదే పరిస్థితి ఎదురవడంతో టాలీవుడ్ హీరో అడివి శేష్ తన కొత్త సినిమా విడుదల తేదీని మార్చినట్టు స్పష్టం చేశారు. ముఖ్యంగా హిందీ మార్కెట్‌లో థియేటర్లు దొరకకపోవడం వల్ల ఆ నిర్ణయం తీసుకున్నట్టు వెల్లడించారు. అడివి శేష్ హీరోగా తెరకెక్కుతున్న తాజా చిత్రం డెకాయిట్ మొదటగా మార్చి 19న విడుదల కావాల్సి ఉంది. అయితే అదే రోజు భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ధురంధర్ 2 విడుదలకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో హిందీ మార్కెట్ లో ఎక్కువ థియేటర్లు ఆ సినిమాకే కేటాయించే పరిస్థితి నెలకొంది. అంతే కాదు ఆ మూవీపై ఆడియన్స్‌తో పాటు అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. దీంతో తమ సినిమాకు సరైన సంఖ్యలో స్క్రీన్లు దొరకడం కష్టమవుతుందని అర్థమయ్యాక.. డెకాయిట్ టీమ్ విడుదల తేదీని మార్చాలని నిర్ణయించింది. ఆ విషయాన్ని శేష్ స్వయంగా తెలిపారు. ఏప్రిల్ 10న డెకాయిట్ రిలీజ్ కానున్నట్లు చెప్పారు. పెద్ద సినిమాలు విడుదలకు వచ్చినప్పుడు థియేటర్ల విషయంలో పోటీ పెరగడం ఇండస్ట్రీలో సహజమని చెప్పారు. ముఖ్యంగా హిందీ బెల్ట్ లో భారీ స్థాయిలో రిలీజ్ అయ్యే సినిమాలు వస్తే చిన్న చిత్రాలకు స్క్రీన్లు దొరకడం కష్టం అవుతుందని తెలిపారు. అలాంటి పరిస్థితుల్లో ప్రేక్షకులకు సరైన అవకాశం దక్కేలా విడుదల తేదీ మార్చడం మంచిదని భావించామని వెల్లడించారు. పెద్ద సినిమా ప్రెషర్ కారణంగా తన సినిమా రిలీజ్ డేట్ మార్చుకున్న తొలి తెలుగు హీరోగా తాను నిలిచానని నవ్వుతూ పేర్కొన్నారు. సినిమా బాగా విడుదల కావాలంటే సరైన టైమింగ్ కూడా అవసరమని చెప్పారు. ఇక డెకాయిట్ సినిమా పాన్ ఇండియా స్థాయిలో రూపొందుతోంది. యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో తెరకెక్కుతున్న ఆ చిత్రంపై ఇప్పటికే మంచి అంచనాలు ఉన్నాయి. అడివి శేష్ ఇప్పటికే చేసిన సినిమాలు కూడా కంటెంట్ బేస్డ్‌గా రూపొందడంతో డెకాయిట్‌పై ప్రేక్షకుల్లో ఆసక్తి పెరిగింది. మరోవైపు, ధురంధర్ 2 భారీ అంచనాలతో రూపొందుతున్న సీక్వెల్ కావడంతో హిందీ మార్కెట్ లో పెద్ద ఎత్తున విడుదల అవుతోంది. ఫస్ట్ పార్ట్ భారీ విజయాన్ని సాధించడంతో రెండో భాగంపై కూడా అందరిలో ఆసక్తి నెలకొంది. దీంతో థియేటర్ల కేటాయింపులో ఆ సినిమాకే ఎక్కువ ప్రాధాన్యం దక్కే అవకాశాలు కచ్చితంగా ఉన్నాయని చెప్పాలి. ఇలాంటి పరిస్థితుల్లో సరైన రిలీజ్ డేట్ ఎంచుకోవడం ఏ సినిమాకు అయినా కీలకం. అందుకే డెకాయిట్ టీమ్ తొందరపడకుండా చిన్న గ్యాప్ తీసుకుని ఏప్రిల్ 10న ప్రేక్షకుల ముందుకు రావాలని నిర్ణయించింది.

# ఖుష్బూ డ్రీమ్ ఫైనల్‌గా నెరవేరుతోంది!



మాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ కథానాయకుడిగా ప్రశాంత్ నీల్ కాంబినేషన్‌లో ఓ భారీ మూవీ రూపొందుతున్న విషయం తెలిసిందే. 'డ్రాగన్' పేరు ప్రధానంగా వినిపిస్తోంది. మేకర్స్ కూడా దాదాపుగా ఇదే టైటిల్ కన్ఫర్మ్ చేస్తున్నారు. హైవోల్టేజ్ యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ఈ మూవీలో ఎన్టీఆర్‌కు జోడీగా కన్నడ బ్యూటీ రుక్మిణి వసంత్ హీరోయిన్‌గా నటిస్తోంది. మైత్రీ మూవీ మేకర్స్ అత్యంత భారీ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా దీన్ని నిర్మిస్తున్నారు. హై వోల్టేజ్ యాక్షన్ సన్నివేశాలతో ప్రారంభమైన ఈ మూవీ షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా జరుగుతోంది. ఈ మూవీ కోసం ఎన్టీఆర్ స్టోరీ డిమాండ్ కారణంగా షాకిచ్చే స్థాయిలో బరువు తగ్గడం తెలిసిందే. ఇందులోని కీలక పాత్రల్లో మలయాళ క్రేజీ హీరో టొవినో థామస్, బాలీవుడ్ సీనియర్ స్టార్ అనిల్ కపూర్ నటిస్తున్నారు. 'కేజీఎఫ్ సిరీస్, 'సలార్' వంటి సంచలన పాన్ ఇండియా మూవీస్ తరువాత ప్రశాంత్ నీల్ చేస్తున్న సినిమా కావడం, ఎన్టీఆర్‌తో ఆయన చేస్తున్న ఫస్ట్ మూవీ కావడంతో ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలు తారా స్థాయికి చేరుకున్నాయి. అంచనాలకు మించి భారీ స్థాయిలో తెరకెక్కుతున్న ఈ భారీ మూవీలో ఇటీవలే బాలీవుడ్ సీనియర్ స్టార్ అనిల్ కపూర్ వచ్చి చేరారు. చైనా, భూటాన్ సరిహద్దులోని ఓ ప్రాంతం నేపథ్యంలో ఈ మూవీని దర్శకుడు తెరకెక్కిస్తున్నాడు. ఇటీవలే టీమ్ కీలక యాక్షన్ ఘట్టాల చిత్రీకరణ కోసం జోర్డాన్ వెళ్లి తిరిగి వచ్చేసింది. ప్రస్తుతం దీనికి సంబంధించిన బ్యాలెన్స్ ఫైట్ సీక్వెన్స్‌ని రామోజీ ఫిల్మ్ సిటీలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సెట్‌లలో చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఈ మూవీలోకి మరో పవర్ ఫుల్ లేడీ ఎంట్రీ ఇవ్వబోతోంది. తనే ఖుష్బు. ప్రశాంత్ నీల్ సినిమాల్లో పవర్ ఫుల్ లేడీ క్యారెక్టర్లకు మంచి స్కోప్ ఉంటుందన్నది తెలిసిందే. ఆ విషయాన్ని కేజీఎఫ్ చాప్టర్ 2లోని రవీనాటాండన్ పోషించిన ఇందిరా గాంధీ క్యారెక్టర్, 'సలార్'లోని శ్రియా శెడ్డి పోషించిన 'రాధారమ' క్యారెక్టర్‌లు స్పష్టం చేశాయి. ఎన్టీఆర్ 'డ్రాగన్' మూవీలోనూ ఇదే తరహాలో సాగే పవర్ ఫుల్ లేడీ క్యారెక్టర్ ఉందట. ఆ పాత్ర కోసం ప్రశాత్ నీల్ సీనియర్ లేడీ ఖుష్బూని ఫైనల్ చేసుకున్నట్టుగా తెలిసింది. గతంలో యంగ్ టైగర్ ఎన్టీఆర్‌తో కలిసి ఓ సినిమా చేయాలన్న డ్రీమ్ ఉందని తమన మనసులోని మాటని బయటపెట్టారు ఖుష్బూ. ఆ డ్రీమ్ ఇన్నాళ్లు 'డ్రాగన్' రూపంలో తీరబోతోందనే వార్తలు వినిపిస్తున్నాయి. త్వరలోనే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటనని మేకర్స్ విడుదల చేయబోతున్నారని తెలిసింది. భారీ స్థాయిలో పాన్ ఇండియా మూవీగా రూపొందుతున్న ఈ మూవీలో ఎన్టీఆర్ నెవర్ బిఫోర్ అవతార్‌లో పవర్ ఫుల్ క్యారెక్టర్‌లో కనిపించబోతున్నారు. 1969 నేపథ్యంలో సాగే ఎపిక్ యాక్షన్ డ్రామా ఇది. దీనికి రవి బాస్రూర్ సంగీతం అందిస్తున్నారు. ప్రశాంత్ నీల్ సినిమాల్లో ఇంత వరకు కనిపించని హైవోల్టేజ్ యాక్షన్ సన్నివేశాలు ఈ మూవీలో ప్రధాన హైలైట్స్‌గా నిలుస్తాయని ఇన్ సైడ్ టాక్.

## ఈ - పంటను త్వరగా పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి





**డెంకాడ (విజయనగరం), (రాజధాని వార్తలు):** ఈ పంటను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఆయన శుక్రవారం డెంకాడ మండలంలో పర్యటించారు. పెదతాడివాడ గ్రామ పొలాలను పరిశీలించారు. ఈ పంట సూపర్ వైజరీ తనిఖీ నిర్వహించారు. రైతులు కిలారి ఎల్లారావు, కోరాడ రఘు పొలాల్లో వేసిన నువ్వుచేలు, ఈ పంట నమోదును పరిశీలించారు. రైతులతో మాట్లాడి వారి సమ స్యలను తెలుసుకున్నారు. వరి పంటకు బదులు ఉద్యాన పంట లను వేయడం ద్వారా అధిక ఆదాయాన్ని పొందవచ్చునని సూచించారు.

ఈ పర్యటనలో ఉద్యానశాఖ డిడి చిట్టిబాబు, వ్యవసాయ శాఖ ఎడిలు నాగభూషణరావు, ఆర్.శ్రీనివాసరావు, మండల వ్యవసాయాధికారి టి.సంగీత, ఉద్యాన అధికారి ఉమాభారతి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శంబర పోలమాంబ అమ్మవారి హుండీల ఆదాయం



**మక్కువ, (రాజధాని వార్తలు):** మక్కువ మండలం శంబర గ్రామములో వేంచేసి ఉన్న ప్రముఖ ఇలవేల్పు ఉత్తరాంధ్ర గిరిజన ఆరాధ్య దేవత కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లి, రాష్ట్ర ప్రభుత్వం చే రాష్ట్ర పండుగగా గుర్తింపు పొందిన శ్రీ పోలమాంబ అమ్మవారి 2026 సంవత్సరం జాతర మహోత్సవములు 3వ మంగళవారం నుండి 6వ మంగళవారాలు యొక్క ఆలయ హిండీలను చదురు గుడి, వనంగుడి హుండీలను తే 06-03-2026ది శుక్రవారం ఉదయం 10 గంటలకు దేవదాయ శాఖ పార్వతీపురం మన్యం జిల్లా దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ మరియు సభ్యులు, ఆలయ కార్య నిర్వహణ అధికారి, గ్రామ పెద్దలు, మాజీ చైర్మన్లు, సేవకులు భక్తులు సమక్షంలో ఆలయ హుండీలను తెరిచి లెక్కించడమైనది. సదరు హుండీలు లెక్కింపు చదురుగుడి 6 హుండీలకు రూ.13,98,640/- లు, వనంగుడి 6 హుండీలకు రూ.4,95,127/- లు వెరసి రూ. 18,93,767/- ఆదాయం వచ్చినది. 4 వారములకు ఈ ఆదాయం వచ్చినది. ఈ హుండీలు లెక్కింపు కార్యక్రమంలో పార్వతీపురం మన్యం జిల్లా దేవదాయ శాఖ అధికారి రాజారావు, ఆలయ చైర్మన్ నైదాన చిన్న తిరుపతి, ఆలయ కార్య నిర్వహణ అధికారి బి.శ్రీనివాస్, సర్పంచ్ వి.సింహాచలమమ్మ, మాజీ చైర్మన్ పూడి దాలి నాయుడు, వసంతల భాస్కరరావు, గంజి కాశి నాయుడు, గొట్టాపు కృష్ణమూర్తి, ధర్మకర్తలు గొట్టాపు భవాని, విజయనగరం విశాఖపట్నం నుండి శ్రీవారి సేవకులు, గ్రామ పెద్దలు సేవకులు ఆలయ ఆశాదిలు, పాల్గొన్నారు.

## వ్యాన్ ఢీకొని వ్యక్తికి గాయాలు



**మక్కువ, (రాజధాని వార్తలు):** మక్కువ మండలం పెద్ద గైసీల గ్రామానికి చెందిన మజ్జి శ్రీనివాసరావు మోటార్ బైక్‌పై కూతురుని ఇంటర్మీడియట్ ఎగ్జామినేషన్ సెంటర్‌కు మక్కువ తీసుకుని వచ్చి దించి తిరిగి గైశాల వెళ్లే క్రమంలో సరాయి వలస బ్రిడ్జి సమీపంలో ఎదురుగా వస్తున్న మినీ వ్యాన్ ఢీ కొట్టడంతో మజ్జి శ్రీనివాస రావుకు కుడి చేతికి తీవ్రమైన గాయం కావడంతో ఆయన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మక్కువ ఎస్ఐ ఎం వెంకట రమణ దర్యాప్తు చేస్తున్నారు.

## కారు బోల్తా పడి వ్యక్తి మృతి

### - ఇద్దరికి తీవ్ర గాయాలు : ఎస్.ఐ కే.కిరణ్ కుమార్ నాయుడు





**గజపతినగరం, (రాజధాని వార్తలు):** కారు బోల్తా పడి ఒక వ్యక్తి మరణించిన ఘటన మరుపల్లి గ్రామం హెచ్.పి పెట్రోల్ బంక్ సమీపంలో జరిగిందని గజపతినగరం సబ్ ఇన్స్పెక్టర్ కే.కిరణ్ కుమార్ నాయుడు విలేకరులకు తెలియజేశారు. ఎస్సై కిరణ్ కుమార్ నాయుడు అందించిన వివరాల ప్రకారం శుక్రవారం తెల్లవారుజామున మానాపురం గ్రామానికి చెందిన రౌతు ధనుంజయ్ రావు, రౌతు సాయి శంకర్, రౌతు చంద్రశేఖర్‌లు వాళ్ళ మిత్రులతో కలిసి విజయనగరం నుంచి మానాపురంకు కారులో వెళ్తుండగా తెల్లవారుజామున రెండున్నర గంటల సమయంలో గజపతినగరం మండలం మరుపల్లి గ్రామం హెచ్.పి పెట్రోల్ బంక్ సమీపానికి వచ్చేసరికి కారు డ్రైవరు మితిమీరిన వేగంతో, ఆజాగ్రత్తగా కారు నడపడం వల్ల కారు బోల్తా పడి, పల్టీలు కొట్టి, ప్రమాదం జరిగిందని ఎస్.ఐ కిరణ్ కుమార్ నాయుడు చెప్పారు.

ప్రమాద సమయంలో కారులో ప్రయాణిస్తున్న రౌతు ధనుంజయ్ రావు అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడని, రౌతు సాయి శంకర్, రౌతు చంద్రశేఖర్‌లకు గాయాలయ్యాయని ఆయన అన్నారు. గాయపడిన ఇరువురు విజయనగరం హాస్పిట ల్‌లో చికిత్స పొందుతున్నట్లు ఆయన తెలియజేశారు. మృతుడు తండ్రి రౌతు శ్రీనివాసరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ కిరణ్ కుమార్ నాయుడు తెలియజేశారు.

## త్వరలో పశువుల మందుల విక్రయ కేంద్రాలు

### - జంతువుల పట్ల క్రూరత్వాన్ని అరికట్టాలి : జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి





**విజయనగరం, (రాజధాని వార్తలు):** రాష్ట్రంలో పశువైద్య సేవలను మరింత చేరువ చేస్తూ, పశుపోషకులకు నాణ్యమైన మరియు చవకైన మందులను అందించడమే లక్ష్యంగా ప్రధానమంత్రి పశు ఔషధి విక్రయ కేంద్రాల ద్వారా పశువుల మందులను అందించేందుకు శ్రీకారం చుట్టాలని జిల్లా కలెక్టర్ ఎస్.రాంసుందర్ రెడ్డి ఆదేశించారు. ఈ పథకం ద్వారా జెనరిక్ మందులను సరసమైన ధరలకే అందుబాటులోకి తీసుకురావడమే కాకుండా, గ్రామ స్థాయిలో మహిళా సాధికారతను పెంపొందించడం ప్రధాన ఉద్దేశ్యమని ఆయన పేర్కొన్నారు. ఈ పథకం అమలుపై కలెక్టరేట్లో శుక్రవారం వివిధ శాఖల అధికారులతో సమీక్ష, జిల్లా జంతు సంక్షేమ సంఘ సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ కేంద్రాల నిర్వహణకు కేవలం మహిళా సభ్యులు కలిగిన ప్రాథమిక గొర్రెల పెంపకందారుల సహకార సంఘాలు (పి ఎస్ బి సి ఎస్) మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అర్హులని, ఆడిటింగ్ పూర్తి చేసుకుని ఎటువంటి బకాయిలు లేని క్రియాశీల సంఘాలే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్పష్టం చేశారు. వెటర్నరీ ఆసుపత్రుల ప్రాంగణంలోనే 120 చదరపు అడుగుల స్థలంలో ఈ కేంద్రాలను ఏర్పాటు చేయాలని చెప్పారు.

**జంతు సంక్షేమ సంఘాన్ని బలోపేతం చేయాలి**

జిల్లాలో జంతువుల పట్ల క్రూరత్వాన్ని నిరోధించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోరారు. 1960 జంతు క్రూరత్వ నిరోధక చట్టం మరియు జీవో నెం. 44 ప్రకారం జంతువుల హక్కులను కాపాడాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కోడి పందాలు, పొట్టేళ్ల పందాలు మరియు జంతువుల అక్రమ రవాణాను కఠినంగా నిరోధించాలని, అక్రమ వధశాలలపై తక్షణ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. అదేవిధంగా ఉపాధి హామీ పథకం నిధులతో ప్రతి నియోజకవర్గంలో రక్షించబడిన మరియు నిరాశ్రయ జంతువుల కోసం 'యానిమల్ హాస్టల్స్' నిర్మించి, నిర్వహణను ఎంపిక చేసిన స్వచ్ఛంద సంస్థలకు అప్పగించాలని ఆదేశించారు. విద్యార్థుల్లో జంతుప్రేమను పెంపొందించేందుకు విద్యా సంస్థల్లో వచ్చే విద్యాసంవత్సరం నుంచి 'కైండ్‌నెస్ క్లబ్స్' ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఈ సమావేశంలో జిల్లా పశు సంవర్థకశాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కె.మురళీకృష్ణ, .జెడ్‌పి సిఈఓ బివి సత్యనారాయణ, డిపిఓ మల్లికార్జునరావు, ఎఫ్ఆర్ఓ వివిఎస్ఎన్ రాజు, ఆర్‌టిఓ యు.దుర్గాప్రసాద్, డిఎస్‌పిసిపి నోడల్ అధికారి డాక్టర్ ఎల్.విష్ణు, వివిధ శాఖల అధికారులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

## స్వర్ణాంధ్ర @2047 క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్

### - ప్రగతి బాటలో మన్యం జిల్లా ఉందని కితాబు



**పార్వతీపురం, (రాజధాని వార్తలు):** రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ రూపొందించిన స్వర్ణాంధ్ర@2047 క్యాలెండర్లను జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి, జేసీ, ఇతర అధికారులతో కలిసి శుక్రవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ లక్ష్యాల సాధనలో జిల్లా అధికారులు చొరవ, సహకారంతో మన్యం జిల్లా ముందంజలో ఉందని కితాబిచ్చారు. వికసిత్ ఆంధ్రప్రదేశ్ సాధనే లక్ష్యంగా స్వర్ణాంధ్రప్రదేశ్ బంగారు భవిష్యత్తు కోసం పేదరిక నిర్మూలన, ఉపాధి ఉద్యోగ కల్పన, నైపుణ్యం మానవ వనరుల అభివృద్ధి, వ్యవసాయంలో సాంకేతికత, ప్రపంచ స్థాయి రవాణా, స్వచ్ఛ ఆంధ్ర, అని దశల్లో సమగ్ర సాంకేతికత మొదలైన 10 సూత్రాలతో విజన్ డాక్యుమెంట్‌ను రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిందని కలెక్టర్ తెలిపారు. ఈ పది సూత్రాల ప్రాధాన్యతను వివరిస్తూ "స్వర్ణాంధ్ర@2047" అంశంతో రూపొందించిన 2026 సంవత్సరం క్యాలెండర్లను జిల్లా స్థాయి కార్యాలయాలు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులకు పంపిణీ చేయాలని సమాచార శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి కె.హేమలత, సబ్ కలెక్టర్ ఆర్.వైశాలి, జిల్లా సమాచార పౌర సంబంధాల అధికారి కె.బాలమన్ సింగ్, ఐసీడీఎస్ పీడీ టి.కనకదుర్గ, డీపీఓ టి.కొండలరావు, డ్వామా పీడీ కె.రామచంద్రరావు, డీఎంహెచ్ఓ డా.ఎస్.భాస్కరరావు, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర భద్రతా తనిఖీలకు జిల్లా కలెక్టర్ ఆదేశం

### జిల్లాలోని 7 ప్రభుత్వ ఆసుపత్రులలో




**పార్వతీపురం, (రాజధాని వార్తలు):** పార్వతీపురం మన్యం జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో రోగుల భద్రత, అగ్నిమాపక మరియు విద్యుత్ ప్రమాదాల నివారణే లక్ష్యంగా జిల్లా కలెక్టర్ డా. ఎన్. ప్రభాకర రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలోని డైరెక్టరేట్ ఆఫ్ సెకండరీ హెల్త్ పరిధిలో ఉన్న 7 ఆసుపత్రులలో తక్షణమే సమగ్ర సేఫ్టీ ఆడిట్ (భద్రతా తనిఖీలు) నిర్వహించాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఇటీవల కొన్ని ఆరోగ్య సంస్థలలో చోటు చేసుకున్న సంఘటనల దృష్ట్యా, ఆసుపత్రులలో భద్రతా ప్రమాణాలను మెరుగుపరచడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ తనిఖీల కోసం వివిధ విభాగాల అధికారులకు నిర్దిష్ట బాధ్యతలను అప్పగించారు. ఈ మేరకు కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు.

అగ్నిమాపక భద్రత : జిల్లా అగ్నిమాపక అధికారి ఆధ్వర్యంలో ఫైర్ ఎక్స్‌టింగ్యూషర్లు, స్ప్రింక్లర్లు, ఎగ్జిట్ మార్గాలు మరియు ఫైర్ ఎన్‌ఓసి సక్రమంగా ఉన్నాయో లేదో తనిఖీ చేస్తారు.

విద్యుత్ భద్రత : ఏపీఈపీడీసీఎల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ ఆధ్వర్యంలో వైరింగ్, ఎర్తింగ్, లోడ్ డిస్ట్రిబ్యూషన్ మరియు జనరేటర్ బ్యాకప్ వ్యవస్థలను పరిశీలిస్తారు.

బ్లడ్ బ్యాంక్ తనిఖీ: డ్రగ్ ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో బ్లడ్ బ్యాంక్ నిల్వ ఉష్ణోగ్రతలు, పరికరాల కాలిబ్రేషన్ మరియు నిరంతర విద్యుత్ సరఫరాపై తనిఖీలు జరుగుతాయి.

ఆక్సిజన్ నిల్వ కేంద్రాలు: ఏపిఎంఎస్ఐడిసి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆధ్వర్యంలో లిక్విడ్ ఆక్సిజన్ ట్యాంకులు, సిలిండర్లు మరియు పైప్‌లైన్ వ్యవస్థల భద్రతను తనిఖీ చేస్తారు. ఈ తనిఖీలన్నింటినీ జిల్లా ఆసుపత్రి సేవల సమన్వయకర్తతో సమన్వయం చేసుకుంటూ పూర్తి చేయాలని, నివేదికను 15 రోజుల్లోగా సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఆసుపత్రులలో నిబంధనల ప్రకారం భద్రతా ప్రమాణాలు పాటించని పక్షంలో కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.

## అంగన్వాడీ కార్యకర్తలకు ఆరోగ్య తనిఖీలు



**బొండపల్లి (గజపతినగరం), (రాజధాని వార్తలు):** మండల కేంద్ర మైన బొండపల్లి పి హెచ్ సిలో శుక్రవారం గంట్యాడ ఐ సి డి ఎస్ ఆధ్వర్యంలో బొండపల్లి అంగన్వాడీ సెక్టార్ పరిధిలో గల అంగన్వాడీ కార్యకర్తలకు ఆరోగ్య తనిఖీలు నిర్వహించారు. వైద్యాధికారి సత్యనారాయణ అంగన్వాడీ కార్యకర్తలను ఆరోగ్యపరమైన సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. అంగన్వాడీ కార్యకర్తలు వృత్తిలో భాగంగా విధులను నిర్వహించే క్రమములో ఒత్తిడి, మానసిక అశాంతి, తదితర సమస్యలు ఎదురయ్యేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలుపై వైద్యాధికారులు పలు సూచనలు చేసారు. కాగా ఈ కార్యక్రమంలో ఐ.సి.డి.ఎస్ సూపర్‌వైజర్ పద్మ, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఆస్తి పన్నుల రివిజన్ పిటిషన్లను క్షుణ్ణంగా పరిశీలించండి : జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్



**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** రెవిన్యూ విభాగానికి సంబంధించిన ఆస్తి పన్నుల రివిజన్ పిటిషన్లను క్షుణ్ణంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జోనల్ కమిషనర్లను ఆదేశించారు. శుక్రవారం ఆయన జీవీఎంసీ సమావేశ మందిరం నుండి రెవెన్యూ విభాగానికి సంబంధించిన ఈ ఆర్ పిలపై అందరు జోనల్ కమిషనర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ మాట్లాడుతూ రెవెన్యూ విభాగానికి సంబంధించిన అన్ని జోన్లలో ఉన్న ఈ ఆర్ పిలను క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. ఆస్తి పన్నులు, ఖాళీ స్థలాల పన్నుల మదింపు మొదలైన వాటి విషయాలలో అధికారులు ఆస్తులకు సంబంధించిన ప్లాను, దస్తావేజులు, ఆయా ప్రాంతాలు, ఆస్తుల పరిశీలన క్షుణ్ణంగా జరపాలన్నారు. ఈ ఆర్ పిలో పెట్టుకున్న దరఖాస్తులకు సంబంధించి ఆస్తి పన్నుల తగ్గింపు, సర్దుబాట్లు, వడ్డీ మాపి, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే ఈ ఆర్ పి దాఖలు చేసిన అర్జీదారుడు తమ ఆస్తులకు సంబంధించిన ఆస్తి పన్నులను పూర్తి స్థాయిలో చెల్లించిన పిదప మాత్రమే వాటిని పరిగణనలోనికి తీసుకొని తగు ప్రక్రియ జరపాలని జోనల్ కమీషనర్లకు కమీషనర్ ఆదేశించారు. అలాగే 2025-26 సంవత్సరంనకు సంబంధించి ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులు, నీటి చార్జీలు, సంబంధిత బకాయిలను వెంటనే వసూళ్లు చేసే ప్రక్రియ నిరంతరం జరిగేలా చర్యలు చేపట్టాలని జోనల్ కమీషనర్లకు కమీషనర్ ఆదేశించారు.

# అపోలో డా. ఖాన్‌ను వరించిన ఓఎస్ఎస్ఎపి సిల్వర్ జూబ్లీ ఎక్సలెన్స్ అవార్డు




**విశాఖపట్నం, (రాజధాని వార్తలు):** ఇటీవల కర్నూలులో జరిగిన ఆర్థోపెడిక్ సర్జన్స్ సొసైటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (ఓఎస్ఎస్ ఎపి) వార్షిక సమావేశంలో తనకు సిల్వర్ జూబ్లీ ఎక్సలెన్స్ అవా ర్డును ప్రధానం చేశారని నగరంలోని అపోలో ఆసుపత్రి సీనియర్ ఆర్థోపెడిక్ సర్జన్, ప్రొఫెసర్ అండ్ హెచ్ఒడి డాక్టర్ అబ్దుల్ ఖాన్ శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సంవత్సరం ప్రతిష్టాత్మకంగా జరిగిన ఆర్థోపెడిక్ సమావేశంలో ఉత్తమ పరిశోధనా పత్రాన్ని సమర్పించినందుకు తనకు ఈ అవార్డు లభించిందన్నారు. హిప్ ఆర్థోస్కోపిక్ అసిస్టెడ్ కోర్ డికంప్రెషన్ అండ్ బిమాక్ ఇన్సర్షన్ ఫలితాలపై గత 5 సంవత్సరాలుగా తాను చేస్తున్న క్లిష్టమైన ఎముకల శస్త్ర చికిత్సల ఆధారంగా ఈ పరిశోధనా పత్రాన్ని రూపొందించి సమర్పించానన్నారు. ఆంధ్రప్రదేశ్ వైద్యవిద్యా శాఖ డైరెక్టర్ డాక్టర్ రఘునందన్ ఈ అవార్డును తనకు అందజేశారన్నారు. తాను ఆంధ్రా మెడికల్ కాలేజీలో ఎంబిబిఎస్ పూర్తి చేసి, ఇంగ్లాండ్లోని లివర్పూల్లో ఆర్థోపెడిక్స్ ఉన్నత శస్త్రచికిత్సలో శిక్షణ పొందానన్నారు. వీటి ఫలితంగా ఎంఆర్సిఎస్ (ఎడిన్, యుకె), ఎంఆర్సిఎస్ (గ్లాస్గ, యుకె), ఎఫ్ఆర్సిఎస్ (టిఆర్ అండ్ ఆర్థో) యూకె అండ్ సిసిటి (టిఆర్ అండ్ ఆర్థో) యుకె అండ్ సిసిటి పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీలను పొందటంతో న్యూఢిల్లీలోని ఎహెచ్ఇఆర్ఎఫ్ ద్వారా ప్రొఫెసర్ అనే అనుబంధ బిరుదును కూడా పొందానన్నారు. ఇంతవరకు 70కి పైగా వైద్య ప్రచురణలు సమర్పించానని, అవి అంతర్జాతీయ ప్రీరివ్యూడ్ జర్నల్స్‌లో ప్రచురించబడి అంతర్జాతీయ కాన్ఫరెన్స్ ఆబ్జెక్ట్ బుక్స్ అండ్ మోనోగ్రాఫ్లో ఉంచారన్నారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ జాతీయ, అంతర్జాతీయ సమావేశాలలో తాను సమర్పించిన 90కి పైగా ఓరల్ అండ్ ఇ-పోస్టర్ ప్రజంటేషన్స్ ఉన్నాయన్నారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించండి

## - సి.ఐ.టి.యు రాష్ట్ర ఉపాధ్యక్షులు అజయ్ కుమార్ డిమాండ్

**గూడూరు, (రాజధాని వార్తలు):** అసెంబ్లీ సమావేశాల్లోనైనా మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కే.అజయ్ కుమార్ డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సి.ఐ.టి.యు) అనుబంధం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని మున్సిపాలిటీల్లో భాగంగా శుక్రవారం నుండి మున్సిపల్ కార్మికులు తమ సమస్యల పరిష్కారం కోసం దీక్ష జరుగుతున్నాయి. ఈ క్రమంలో గూడూరు మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట మున్సిపల్ మహిళా కార్మికులు, రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సి.ఐ.టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కటారి అజయ్ కుమార్ పాల్గొనడం జరిగింది. ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాలు ముగింపులోనైనా మున్సిపల్ కార్మికులకు న్యాయం చేయాలని, అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు సందర్భంగా ఉద్యోగాలు పర్మినెంట్, ప్రభుత్వమే జీతాలు చెల్లించాలి, జీ.వో ఆర్.టి.సి నెంబర్ 1615 ప్రకారం పి.ఆర్.సి జీతాలు చెల్లింపు, కరువుభత్యం, మధ్యంతర భృతి, ఇంజనీరింగ్ కార్మికులకు టెక్నికల్ జీతాలు, పదవి విరమణ



వయసు 62 ఏళ్లకు పెంపు, రిటైర్మెంట్ బెనిఫిట్స్, గ్రాడ్యుటి, పిల్లలకు ఉద్యోగాలు, కార్మికులకు సంక్షేమ పథకాలు, ఎన్.ఎం.ఆర్, బదిలీ, కోవిడ్, డైలీవేజ్, ఎం-బుక్, అడిషనల్ వర్కర్స్, క్లాఫ్ డ్రైవర్లకు సమాన పనికి సమాన వేతనం, తదితర డిమాండ్ల పరిష్కారం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ రాష్ట్ర నాయకులు ధారా కోటేశ్వరరావు, జిల్లా కార్యదర్శి ఆర్.ఎం.సునీల్ కుమార్, మహిళ నాయకులు, కార్మికులు కె.పెంచలమ్మ, డి.మణెమ్మ, జి.మేరీ, ఎం.జయమ్మ, పి.పెంచలమ్మ, ఎన్.వెంకటరమణ, గూడూరు పట్టణ సి.ఐ.టి.యు ప్రధాన కార్యదర్శి బి.వి.రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాట్రకాయలగుంటలో కోకా కోలా సి ఎస్ ఆర్‌తో అంగన్వాడీ భవనం ప్రారంభం

**శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు):** తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం కాట్రకాయలగుంట గ్రామంలో నూతనంగా నిర్మించిన అంగన్వాడీ స్కూల్ భవనాన్ని కోకా కోలా కంపెనీ సిఎస్ఆర్ నిధుల సహకారంతో ప్రారంభించారు. ఈ భవనాన్ని స్థానిక ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి శుభారంభం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో చిన్నారులకు మెరుగైన విద్యా సదుపాయాలు అందించడం ఎంతో అవసరమని, అంగన్వాడీ కేంద్రాలు పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తాయని తెలిపారు. కోకా కోలా సంస్థ సిఎస్ఆర్ కార్యక్రమాల ద్వారా గ్రామ అభివృద్ధికి తోడ్పడటం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏర్పేడు టీడీపీ పార్టీ అధ్యక్షుడు పేరం నాగరాజ నాయుడు, నైనూరు పున్నారావు, ఏర్పేడు పాక్స్ ఛైర్మన్ మహేష్ రెడ్డి, సిఎస్ఆర్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ షేక్ ఖలీల్ బాషా, పిఎసి ఆఫీసర్ నితేష్ (హెచ్ సి సి బి), సిడిపిఓ కృష్ణవేణి, సూపర్‌వైజర్ రత్నమ్మ అదేవిధంగా గాలి కృష్ణవేణి, రాఘవేంద్ర, సురేష్, చంద్రశేఖర్ నాయుడు, రాజా,



గుణాయాదవ్, కె.కె.రమణ, రాచటి సుబ్రహ్మణ్యం, మునిరెడ్డి, కేశినేని సుబ్రహ్మణ్యం, నారాయణ, రామదాసు, బి.కృష్ణయ్య, చంద్ర, శ్రీపతి, వెంకటరమణ, బాలకృష్ణారెడ్డి, సుబ్రహ్మణ్యం రెడ్డి, నాగంపల్లి సుబ్రహ్మణ్యం రెడ్డి, హరి, వై. మనో హర్ నాయుడు తదితర నాయకులు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ : దళితవాడపై వివక్షను విడనాడాలి



**శ్రీకాళహస్తి, (రాజధాని వార్తలు):** శ్రీకాళహస్తి పట్టణంలోని వి.యం పల్లిలో దళితవాడల పట్ల మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ అధికార యంత్రాంగం అనుసరిస్తున్న వివక్షాపూరిత వైఖరి తీవ్ర దిగ్భ్రాంతిని కలిగిస్తోందని వి.యం పల్లి వార్డు ప్రజలు వాపోయారు. ఇంటి పన్నులు చెల్లించలేదనే నెపంతో పట్టణమంతా తాగునీటి సరఫరా సజావుగా సాగుతుండగా కేవలం వి.యం పల్లి దళితవాడల్లోనే నీటిని సరఫరా చేసే పైప్ లైన్ వాల్వ్ తీసుకెళ్ళి నీటి సరఫరాను నిలిపివేయడం శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ అప్రజాస్వామిక ధోరణికి నిదర్శనం అన్నారు. శ్రీకాళహస్తి మొదటి వార్డులోని వి.యం పల్లి వార్డు ప్రజలు వాపోయారు. పట్టణంలోని ఇతర సంపన్న వర్గాల ప్రాంతాల్లో పన్ను బకాయిలు ఉన్నప్పటికీ అక్కడ లేని కఠిన నిబంధనలు కేవలం వి.యం పల్లిలో మాత్రమే వర్తింపజేయడం రాజ్యాంగ విరుద్ధమని, పన్ను వసూలుకు ఇతర మార్గాలు ఉన్నప్పటికీ నిత్యావసరమైన నీటిని నిలిపివేసి నిరుపేదలైన దళితులను ఇబ్బందులకు గురి చేయడం అమానుషం అని ఆవేదన వ్యక్తం చేశారు. సామాజికంగా వెనుకబడిన వర్గాలను లక్ష్యంగా చేసుకొని ఇబ్బందులకు, భయభ్రాంతులకు గురి చేయడం మున్సిపల్ చట్టాలకు వ్యతిరేకమని శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్ అధికార దుర్వినియోగం చేస్తున్నారని తెలిపారు. పన్నుల వసూలు పేరుతో కేవలం ఒక వర్గంపైనే కక్ష సాధింపు చర్యలకు దిగడం నాగరిక సమాజంలో ఆమోదయోగ్యం కాదని, ఇది ముమ్మాటికీ దళితులపై జరుగుతున్న సామాజిక వివక్షే అని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే శ్రీకాళహస్తి పట్టణంలోని మొదటి వార్డు అయిన వి.యం పల్లిలో తాగునీటి సరఫరాను పునరుద్ధరించాలని,వివక్షపూరిత నిర్ణయాలు తీసుకున్న శ్రీకాళహస్తి మున్సిపల్ కమిషనర్‌పై ఉన్నతాధికారులు విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని, పేద ప్రజల ఆర్థిక స్థితిగతులను పరిగణనలోకి తీసుకోకుండా ఇలాంటి అనాలోచిత నిర్ణయాలు పునరావృతం కాకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. శ్రీకాళ హస్తి మున్సిపల్ కమిషనర్ చేసిన ఈ వివక్షాపూరిత చర్యపై జాతీయ, రాష్ట్ర ఎస్.సి కమిషన్, మానవ హక్కుల సంఘాలకు, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళనున్నట్లు తెలియజేశారు.

# టీటీడీ ఈవోగా ముద్దాడ రవిచంద్ర బాధ్యతల స్వీకారం



**తిరుపతి, (రాజధాని వార్తలు):** శ్రీవారి ఆలయంలో శుక్రవారం ఈవోగా శ్రీ ముద్దాడ రవిచంద్ర బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఆయన టీటీడీ పాలక మండలి సభ్య కార్యదర్శిగా ప్రమాణ స్వీకారం చేశారు. టీటీడీ అదనపు ఈవో సి.హెచ్.వెంకయ్య చౌదరి వారి చేత ప్రమాణ స్వీకారం చేయించారు. శ్రీవారిని దర్శించుకున్న అనంతరం ఈవో దంపతులకు రంగ నాయకుల మండపంలో పండితులు వేదాశీర్వచనం అందించగా అదనపు ఈవో తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయం ముందు ఈవో మీడియాతో మాట్లాడుతూ గత నెల రోజులుగా తిరుమలలో చాలా విషయాలు నేర్చుకున్నానని తెలిపారు. శ్రీవారి భక్తులకు సాటి భక్తుడిగా సేవ చేస్తానని తెలిపారు. భక్తుల నుండి సలహాల సూచనలు వచ్చాయని, వాటిని తానే స్వయంగా పరిశీలించి ఆ అనుభవంతో భక్తులకు మంచి ఆధ్యాత్మిక అనుభూతి కలిగేలా ఏర్పాట్లు చేస్తామని తెలియజేశారు.

# విద్యార్థి దశ నుండే చట్టాలపై అవగాహన ఉండాలి

## - గూడూరు రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ తిరుపతయ్య




**గూడూరు, (రాజధాని వార్తలు):** విద్యార్థి దశనుండే చట్టాలపై అవగాహన పెంచుకోవాలని, విలువలతో కూడిన విద్య నేర్చుకున్నప్పుడే సమాజంలో గుర్తింపు విలువ ఉంటుందని గూడూరు రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ తిరుపతయ్య తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా ఆదిశంకర టెక్నో స్కూల్ విద్యార్థులకు రూరల్ పోలీస్ స్టేషన్లో చట్టాలపై అవగాహన కల్పించారు. గూడూరు పట్టణంలోని రూరల్ పోలీస్ స్టేషన్లో ఎస్సై తిరుపతయ్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా ధైర్యంగా చెప్పండి న్యాయం వైపు నడవండి అనే కార్యక్రమాన్ని నిర్వహించి, ఆదిశంకర టెక్నో స్కూల్ విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... విలువలతో కూడిన విద్య అవసరమని, విద్యార్థి దశ నుండే చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, మహిళలకు పటిష్టమైన రక్షణ అందించడంలో పోలీస్ వ్యవస్థ ముందుంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్, మరియు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పంటపాలెం ప్రజలకు రెండు నెలలుగా బియ్యం కట్



**ముత్తుకూరు, (రాజధాని వార్తలు):** మండలంలోని పంటపాలెం పంచాయతీ పరిధిలో ఉన్న ఏకైక రేషన్ షాపు పరిధిలో ప్రజలకు ఫిబ్రవరి మార్చి రెండు నెలలు బియ్యం నేటికీ ఇవ్వలేదు అని సర్పంచ్ ఆలపాక శ్రీనివాసులు శుక్రవారం డిప్యూటీ తాసిల్దార్‌కి వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పంటపాలెం పంచాయతీ పరిధిలో ఒకే ఒక్క రేషన్ షాప్ ఉన్నదన్నారు. సుమారు 950 కార్డులు కలిగిన ఏకైక మండలంలోని 35 నెంబర్ రేషన్ షాప్ అని ఆయన తెలిపారు. అయితే గత నెల 7వ తేదీన సివిల్ సప్లై అధికారులు ఆ షాప్‌పై దాడులు చేసి డీలర్ వద్ద అధికంగా బియ్యం నిల్వలు ఉన్నాయంటూ అతనిపై కేసు నమోదు చేసి దేశం షాపును తొలగించడం జరిగిందన్నారు. అయితే ప్రత్యామ్నాయంగా వెంటనే వివోఏకు, లేదా వీఆర్వో సమక్షంలోనైనా బియ్యం పంపిణీ చేయాల్సి ఉన్న రెవిన్యూ అధికారులు ఆ ప్రక్రియ చేపట్టలేదు. దీంతో ఫిబ్రవరి నెలలో లబ్ధిదారులు బియ్యం తీసుకుని వెళ్లలేకపోయారు. అయితే ఈనెల 1వ తేదీ నుండి కనీసం బియ్యం ఇవ్వాల్సి ఉండగా నేటికీ కూడా బియ్యం పంపిణీకి అధికారులు ఎలాంటి చర్యలు చేపట్లేదన్నారు. ప్రస్తుతం ఆరు రోజులు గడిచిపో యిందని నేను కేవలం వారం రోజులు మాత్రమే బియ్యం పంపిణీకి అవకాశం ఉందన్నారు. అయితే నేటి వరకు పంపిణీకి ఒక అధికారిని గాని, బియ్యం గోడౌన్‌లో నుండి గ్రామానికి తరలించడం గాని అధికారులు చర్యలు చేపట్లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో హరిజనులు, గిరిజనులు, వృద్ధులు, వితంతువులే సుమారు 700 కార్డులు ఉన్నాయన్నారు. బియ్యం లేక రెండు నెలలుగా వీరంతా అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. బయట మార్కెట్లో 50 నుండి 70 రూపాయల వరకు కేజీ బియ్యం ధర పలుకుతుందని వాటిని కొని పేదలైన వారు తినే పరిస్థితి లేక గిరిజనులు గత నెలలో పస్తులతో గడపాల్సిన దుస్థితి నెలకుందన్నారు. అలాగే ఈ నెల ఒకటో తేదీ నుండి నేటి వరకు బియ్యం కోసం షాప్ వద్దకు వచ్చి తిరిగి వెళుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణం సత్యమైన ఏర్పాట్లు చేసి ఈనెల 15వ తేదీలోగా అందరికీ బియ్యం అందేలా చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయమై సివిల్ సప్లై డిప్యూటీ తాసిల్దారుని వివరణ కోరగా తాసిల్దార్ కార్యాలయం నుండి ప్రత్యామ్ ఏర్పాట్లు కొరకు నివేదిక రాలేదని అది రావడంలో ఆలస్యం జరిగిందని సకాలంలో ఈనెల బియ్యం సరఫరా చేయలేకపోతున్నామని ఒకటి రెండు రోజుల్లో ఈ సమస్యకు పరిష్కారం చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు రావి విజయకుమార్ రెడ్డి, స్థానిక వైసిపి నాయకులు చెంగారెడ్డి, దిలీప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# RAJADHANI CLASSIFIEDS Ad. Call
# 9440662699, rajadhanivartalu.com

## EDUCATIONAL

- కల్లం ఇంజనీరింగ్ కాలేజీ, గుంటూరు, 0863-2119726
- యస్ ఆర్ ఐ అకాడమీ ఆఫ్ సైన్సెస్ అండ్ హాస్పిటల్, మంగళగిరి 08645-230101
- ఎయిమ్స్ హాస్పిటల్, మంగళగిరి 9493065718
- యస్ ఆర్ యమ్ యూనివర్సిటీ, ఏపీ నీరుకొండ, 0863-2429299
- విట్ యూనివర్సిటీ, ఏపీ, ఐనవోలు, 0863-2370444
- IVY Overseas, Vijayawada 73375 55680
- VIVA School, Nambur 0866 668 8999
- , అరవింద స్కూల్ వేర్ ఈచ్ చైల్డ్ ఈజ్ స్పెషల్, మంగళగిరి 08645-246878
- Eurekha Child, An AID India Initiative, Chennai 89398 20480
- Adarsha Educational Society Visakhapatnam, 0891-287 4605
- SPRITS Colleges, Kadapa, 9848664650
- Centuriaon University Rollavaka, AP 9840015963

## HOSPITALS

- అష్రఫ్ మెటర్నిటీఇ అండ్ టి మల్టీ స్పెషాలిటీ హాస్పటల్, విజయవాడ డా.యం.ఎ. రెహమాన్, 0866-2475087
- చింతలూరు ఆయుర్వేదం డాక్టర్ డి.విశ్వనాథ్, 9032990138
- హాసిని మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ మందడం, డా. రహీమ్ బాషా 87902 27564
- శాస్త్రి బామ్ ఆయుర్, మంగళగిరి, 7999959999
- Manipal Hospitals, Vijayawada, 0866-2469700
- Sri Sivanath Ayurvedic Clinic Vijayawada, 09440 162256
- Rushad Opticals,Mangalagiri 99667 87654

## MATRIMONIAL

- కావ్యశ్రీ మ్యారేజ్ లింక్స్:1వ, 2వ,లేట్ మ్యారేజెస్, తోడు,సంబధాలు, డైవోర్సీస్, విడోస్, డోయర్స్,పెన్షనర్లకు,అన్ని కులాల వారికీ పోస్ట్ సెటిల్మెంట్లు(స్త్రీలకు ఫ్రీ రిజిస్ట్రేషన్) ఫోన్: 9100669324
- జానీ మ్యారేజ్ లింక్స్, విజయవాడ 985394613
- Post your Alliances ad on Rajadhani Vartalu NewsPaper
- Post your Alliances ad on rajadhanivartalu.com

## REAL ESTATE

- New Sneha Builders & Developers, Kurnool, AP 9440662699
- గాలిసా రియల్ ఎస్టేట్, అమరావతి 9440662699
- Apartments for Sale, Attractive Price,Crystal Constructions, Gated Community, NRI Hospital Road, Srinivasam Apartments, Mangalagiri, 9440662699
- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పరస్పర సహాయ సహకార గృహనిర్మాణ సంఘం, 0866-2452129
- ప్రైమ్ లివింగ్ రియల్ ఎస్టేట్ మంగళగిరి, 994860855

## NGO's

- శ్రీ శారదా పీఠం, విశాఖపట్నం 0891-2763332
- జ్ఞానానందం, ఐనవోలు చర్చ్ 8790878542
- ఇమ్మానుయేల్ చర్చ్, ఐనవోలు 9866777439
- Christian Rights Protection Service of India, Vijayawada 79897 88645
- రామయ్య చారిటబుల్ ట్రస్ట్ ప్రెసిడెంట్ చి.రమేష్, మంగళగిరి 0863-999999

## RESTAURENTS

- New Continental Park Hotel Vijayawada, 0866-6679999
- అయ్యూబ్ బిర్యానీ హౌస్, ఇబ్రహీంపట్నం 9502727306
- Hotel Ilapuram, Vijayawada 0866-2575251
- Lemontree Premier, Vijayawada, 0866-6919999
- Bismilla Biryani Point Tadepalli, 6300096288
- Khaleel Bhai Family, Restaurent, Guntur 855087555
- Novotel,Vijayawada 0866-6688999
- నాని స్వీట్స్, మంగళగిరి 8374220220, 9989229799
- Lakshmi Mourya Malkapuram, 9052631122
- Seweet Magic, Mangalagiri 9059323334
- Hello Idly, Mangalagiri 95424 93333
- Chill Out Restaurent Undavalli, 8179549922
- Hotel Park Residency Vijayawada-81216 69996

## COMPANIES

- ఈ-కామర్స్ కన్సల్టింగ్ నవీన్, 9008640610
- Insurence needs for NRI's Call 6305479394
- Hareesh Video Shooting 9666643567
- S RICE Traders Vijayawada 9849741984
- రవికాంత్, ఐటీ కన్సల్టింగ్ 9908188454
- ఎల్రక్టానిక్స్ స్మార్ట్ సొల్యూషన్స్, మంగళగిరి 0866-2466675
- ఐవిస్ ఇ-సర్వీలియన్స్ కంపెనీ మంగళగిరి, 040-40038590
- నవీన్ ఈకామర్స్ కన్సల్టింగ్ 9008640610
- యూ యస్ ఎ స్మార్ట్ డీల్స్ గ్లోవ్స్ మాస్క్స్ 001-2489965595
- సిహెచ్.చంద్రశేఖర రెడ్డి, ది నూతక్కి ప్రాథమికవ్యవసాయ సహకార పరపతి సంఘం లిమిటెడ్, 08645-275239
- ఇన్కమ్ టాక్స్ ప్రాక్టీషనర్లు మంగళగిరి, 789998999
- Visakha Healthcare 92466 46561
- Vivanta, Vijayawada 0866 664 4444
- Minerva Grand 0866 667 8888
- Rain Tree Park, Nambur, ijmprop.com
- Echo Friendly Bags, Hyderabad-92461 69069
- ఏపీ యస్ యస్ డి సి హెల్ప్ లైన్ తాడేపల్లి, 8004252422
- Sri Venkateswara panbrokers, Guntur 0863-2228628
- మధు గ్రాఫిక్స్ డిజైనర్, హైదరాబాద్ 6303728907
- AICA Events, 9133133688
- శ్రీ దుర్గా డిజైనర్స్ లేడీస్ టైలర్స్ మంగళగిరి, 9959308664
- Madeena Trading Company Vijayawada, 9000628426
- పొట్లాబత్తుని శ్రీకాంత్ లక్ష్మీ సారీస్, మంగళగిరి 08645-234002
- డిజిటల్ ఎక్స్‌పోనెంట్స్, కిషోర్ digitalexponents.in 7793903754
- చైతన్య జి.జి బ్యాంక్, రాయపూడి గుంటూరు జిల్లా, 08645-244266
- ఏపీ యస్ ఆర్ టీ హెల్ప్ లైన్ తాడేపల్లి, 0863-2340678
- జవహర్ ఆటోనగర్ ఆటోమొబైల్ టెక్నికల్ అసోసియేషన్ 9394139239, 8143444459
- Capital Way Residency, Tadepalli, 9493523232
- Lemon Tree Hotel, Vijayawada, 866 691 9999
- For Classifieds ad, Call 9440662699
- Rajadhani Real Estate Plots,Amaravati, AP Buy / Sell 9440662699

RAJADHANIVARTALU.COM
9440662699


# జనగణన పారదర్శకంగా జరగాలి

## - జనగణనపై మూడు రోజుల శిక్షణా తరగతులను ప్రారంభించిన రమాదేవి






**అమలాపురం, (రాజధాని వార్తలు):** దేశ వ్యాప్తంగా నిర్వహించనున్న 16వ జనగణన ప్రణాళికాబద్ధంగా సమర్థవంతంగా నిర్వహించేందుకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తు న్నట్లు 2027 జనాభా లెక్కల సీనియర్ పరిశోధన అధికారి ఎంబి రమాదేవి తెలిపారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం కలెక్టరేట్‌లో మూడు రోజులు పాటు నిర్వహించనున్న జనాభా లెక్కల సేకరణకు సంబంధించి గోదావరి భవన్‌లో మొదటి రోజు శిక్షణ తరగతులను శుక్రవారం ప్రారంభించారు. జనగణన దేశ నిర్మాణంలో అత్యంత కీలకమైనదని జనగణన కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సహకరించి విజయవంతం చేయాలన్నారు. భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న 16వ జనగణన కార్యక్రమం దేశ నిర్మాణంలో అత్యంత కీలకమైన ప్రక్రియని, ప్రతి ఒక వ్యక్తిని ఖచ్చితంగా లెక్కించడం అవసరమన్నారు. జనగణన ద్వారా సేకరించే ప్రతి సమాచారం దేశం, రాష్ట్రం, జిల్లా, గ్రామ అభివృద్ధికి తోడ్పడుతుందని ఆమె అన్నారు. అక్షరాస్యత రేటు, లింగ నిష్పత్తి, జనాభా సంఖ్య వంటి కీలక అంశాలన్నీ జనగణన ఆధారంగానే నిర్ణయించబడ తాయని ప్రతి ఎన్యూమరేటర్ సేకరించే సమాచారం ఎంతో విలువైనదని పేర్కొన్నారు. జనగణన ప్రక్రియ 1872 సంవత్సరం నుంచి కొనసాగుతుండగా ఇప్పటి వరకు అనేకసార్లు నిర్వహించబడిందని, ప్రతి దశలోనూ దేశ ప్రణాళికలు రూపొందించడంలో ఇది కీలక పాత్ర పోషిస్తోందన్నారు. కేంద్రం నుంచి రాష్ట్రాలకు వచ్చే ఆర్థిక నిధుల కేటాయింపులో జనాభా ఒక ప్రధాన ప్రమాణంగా ఉండడంతో ప్రతి వ్యక్తిని లెక్కించడం చాలా ముఖ్యమన్నారు. ఎన్యూమరేటర్లు కొంతమంది వ్యక్తులను లెక్కించకుండా వదిలేస్తే అది పెద్ద మొత్తంలో జనాభా తగ్గినట్లుగా నమోదవుతుందని దీని ప్రభావంగా రాష్ట్రానికి రావాల్సిన వేల కోట్ల రూపాయల నిధులు తగ్గే అవకాశం ఉంటుందన్నారు. ఈసారి జనగణన పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించబడుతుందని, అందువల్ల గతంలోలాగా ఫలితాలు రావడానికి ఎక్కువ సమయం పట్టదని సాధారణంగా ఏడాది పట్టే ప్రక్రియ ఇప్పుడు డిజిటల్ విధానంలో సుమారు ఆరు నెలల్లోనే పూర్తయ్యే అవకాశం ఉందని తెలి పారు. కుల గణన నిర్వహించబడుతున్నందున అది సామాజిక న్యాయం సాధనలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. సమాజంలోని ప్రతి వర్గం యొక్క నిజమైన జనాభా వివరాలు తెలిసినప్పుడే, సరైన ప్రాతినిధ్యం, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం సాధ్యమవుతుందన్నారు. ముఖ్యంగా చార్జ్ ఆఫీసర్స్ పాత్ర చాలా కీలకమైనదని తెలిపారు. క్షేత్ర స్థాయిలో వచ్చే సందేహాలను చార్జ్ ఆఫీసర్స్ నివృతం చేస్తూ ఎన్యూమరేటర్లను ముందుకు నడిపించాలన్నారు. ఏప్రిల్ 16 నుండి సెల్ఫ్ ఎన్యూమరేషన్ ప్రారంభ మవుతుందని మే 1 నుండి హౌస్ లీస్టింగ్ కార్యక్రమం ప్రారంభమవుతుందని అందించే సమాచారం పూర్తిగా అధ్యయనం చేసి, ఎన్యూమెటీర్స్, సూపర్‌వైజర్‌కు చార్జ్ ఆఫీసర్లలు సరైన మార్గనిర్దేశం చేయాలన్నారు. ప్రజలతో స్నేహపూర్వకంగా మాట్లాడి వారు చెప్పిన సమాచారాన్ని నిజాయితీగా నమోదు చేసి స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రముఖుల సహకారంతో డేటా సేకరించడం సులభం అవుతుందన్నారు.

జనగణన చేపట్టనున్న ప్రాంతాలలో ముం దుగానే సమాచారం ఇవ్వాలని వాట్సాప్ గ్రూపులు వంటి ఆధునిక కమ్యూనికేషన్ మార్గాలను ఉపయోగించి, ఏ రోజు ఏ సమయా నికి మీరు వారి ప్రాంతానికి వస్తున్నారో ముందుగా తెలియజేస్తే ప్రజలు అందుబాటులో ఉంటారని తద్వారా ప్రతి వ్యక్తిని జనగణ నలో నమోదు చేయవచ్చున్నారు. ఎన్యూమ రేటర్లు, సూపర్వైజర్‌లు క్షేత్ర స్థాయిలో చేసే పనిని ఛార్జ్ ఆఫీసర్లు సమర్థవంతంగా పర్యవేక్షించాలని, వారిపై అనవసర ఒత్తిడి లేకుండా సానుకూలంగా ప్రోత్సహిస్తూ పనిచేయిస్తే మంచి ఫలితాలు వస్తా యన్నారు. మార్చి 7 నుంచి 9వ తేదీ వరకు జరిగే శిక్షణలో జిల్లా, మండల స్థాయి సెన్సస్ అధికారులకు జనగణన నిర్వహణకు సంబంధించిన విధివిధానాలు, బాధ్యతలు, హౌస్ లిస్టింగ్ ప్రక్రియ, డేటా సేకరణ విధానం తదితర అంశాలపై సమగ్ర అవ గాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ అధికారులు చంటి, వెంకటరమణ, బి భాగ్యప్ప, గణాంక ఇన్వెస్టిగేటర్లు సోను యాదవ్, హటీరీ తరుణ్, తాసిల్దార్లు, ఎంపీడీవోలు, ఉప తాసిల్దార్లు, సహాయ గణాంక అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాకినాడ అపోలోలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**కాకినాడ, (రాజధాని వార్తలు):** మహిళల పాత్రను గౌరవిస్తూ, ముఖ్యంగా ఆరోగ్య రంగంలో వారు అందిస్తున్న సేవలను గుర్తిస్తూ కాకినాడలోని అపోలో హాస్పిటల్స్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకకు కాకినాడ జిల్లా అసిస్టెంట్ కలెక్టర్ మనీషా, ఐఏఎస్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆసుపత్రి యాజమాన్యం ఆమెను సత్కరించి జ్ఞాపికను అందజేసింది. ఆసుపత్రి సందర్శన సంద ర్భంగా మనీషా మహిళా సిబ్బంది, వైద్యులు, నర్సులతో ముచ్చటించి వారి సేవలను అభినందించారు. ఈ సందర్భంగా మనీషా మాట్లాడుతూ ముఖ్యంగా మహిళలు మరియు చిన్నారుల ఆరోగ్య సేవలలో అపోలో మహిళా సిబ్బంది అంకితభా వంతో పనిచేస్తున్నారని ప్రశంసించారు. నర్సింగ్ సిబ్బంది మరియు మహిళా వైద్యులు సమాజానికి మరింత సేవ చేయాలని ప్రోత్సహించారు. మహిళా సాధికారత, బాలికల విద్య, సమాజంలో మహిళలకు గౌరవం మరియు అన్ని రంగాల్లో సమాన అవకాశాలు కల్పించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. భారతదేశ ఆరోగ్యరంగ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని, మహిళా వైద్యులు మరియు నర్సులు దేశ సేవలో అందిస్తున్న సేవలు అమూల్యమని తెలిపారు. అనంతరం అపోలో హాస్పిటల్స్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డా.అడికి గణేష్ మాట్లాడుతూ ఆసుపత్రిలో మహిళా సిబ్బందికి గౌరవం మరియు సాధికారతకు ఎల్లప్పుడూ ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. అపోలో హాస్పిటల్స్‌లో సుమారు 65 శాతం మంది సిబ్బంది మహిళలేనని, ముఖ్యంగా నర్సింగ్ మరియు క్లినికల్ సపోర్ట్ విభాగాల్లో వారు రోగులకు ఉత్తమ సేవలు అందిస్తున్నారని చెప్పారు. డిప్యూటీ మెడికల్ సూపరింటెండెంట్ డా.పి.పి. చటర్జీ మాట్లాడుతూ మహిళల విద్య మరియు సాధికారత సమాజ అభివృద్ధికి అత్యంత అవసరమని తెలిపారు. మహిళలకు సమాన అవకా శాలు కల్పిస్తే దేశ అభివృద్ధి మరింత బలపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాకినాడ ప్రాంతంలో తొలి మహిళా సీటీవీఎస్ సర్జన్ డా.పుష్యామి సేవలను ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆమె ప్రతి నెల 25కి పైగా హృదయ శస్త్రచికిత్సలు నిర్వహిస్తూ పెద్దలు మరియు చిన్నారులకు విజయవంతంగా శస్త్రచికిత్సలు చేస్తూ వైద్య రంగంలో మహిళల పెరుగుతున్న నాయకత్వానికి ఉదాహరణగా నిలుస్తున్నారని తెలిపారు. ఈ సంవత్సరం మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఆదివారం రోజున రావడంతో, అన్ని మహిళా సిబ్బంది పాల్గొ నేలా అపోలో హాస్పిటల్స్ ఈ కార్యక్రమాన్ని ముం దుగానే శుక్రవారం నిర్వహించింది. అలాగే మహిళా సిబ్బంది సేవలను గుర్తిస్తూ ఆదివారం వారికి విశ్రాంతి దినంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో డా.కరుణాకర్ రెడ్డి (యూరాలజిస్ట్), జి.వి.ఆర్.మూర్తి (హెడ్ ఆపరేషన్స్), డా. షెరాన్ (అసోసియేట్ మెడికల్ సూపరింటెండెంట్), మహేందర్ (హెచ్‌ఆర్ మేనేజర్), స్వప్న (నర్సింగ్ సూపరింటెండెంట్) తదితరులు పాల్గొన్నారు.

Printed & Published by Pattan Hussain Khan, on behalf of M/S Vastitude Media Pvt.Ltd; Printed at Jagathi Publications Ltd., Sakshi Press, Survey No. 766/2 Ankireddy Palem Village, Guntur Rural, Dist. Guntur-522005, AP; Published at 6-45/1, Thullur Mandal, Guntur Dt,AP-522237; RNI NO: APTEL/2019/77985, Whatsapp: 9440662699,Email: rajadhanivartalu@gmail.com | Web: rajadhanivartalu.com | Founding Editor: Pattan Hussain Khan